# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 14 సంచిక : 345 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 4-12-2025 పేజీలు : 12 వెల రూ.3/


## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

- రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్
- భట్టితో కలిసి ఆహ్వానించిన సీఎం రేవంత్
- దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం



**న్యూఢిల్లీ,డిసెంబర్3** దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్

మిగతా 2వ పేజీలో..

## దివ్యాంగులకు చంద్రబాబు 'ఇంద్రధనస్సు'..

- 7 వరాలతో పాటు భారీ నజరానాలు!
- విజయవాడలో అట్టహాసంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు
- దివ్యాంగులకు ఏడు వరాలు ప్రకటించిన సీఎం చంద్రబాబు
- అంధ మహిళా క్రికెటర్లు కరుణ, దీపికలకు భారీ ఆర్థిక సాయం
- ఇకపై దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్న సీఎం
- అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటుకు హామీ




**విజయవాడ**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించి 'ఇంద్రధనస్సు' పేరుతో 7 వరాలను ప్రకటించారు. దీంతో పాటు ఇటీవల అంధ మహిళల ప్రపంచ కప్ క్రికెట్ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులకు భారీ నజరానాలు ప్రకటించి అండగా నిలిచారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, అంధ మహిళల క్రికెట్ జట్టు సభ్యులు కరుణ కుమారి, దీపిక దేశం గర్వపడేలా రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కరుణ కుమారికి రూ.15 లక్షల నగదు, ఇంటి నిర్మాణానికి సాయం అందిస్తామని ప్రకటించారు. మరో క్రీడాకారిణి దీపికకు రూ.10 లక్షల ప్రోత్సాహకం, ఇంటి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. వారి కోచ్ అజయ్ కుమార్ రెడ్డికి రూ.2.50 లక్షల నగదు బహుమతిని ప్రకటించారు. ఇదే వేదికపై ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తరపున అంధ మహిళల క్రికెట్ జట్టుకు రూ.10 లక్షల చెక్కును, గొట్టిపాటి హర్షవర్ధన్, ఏసీఏ తరపున కరుణకుమారికి మరో రూ.10 లక్షల చెక్కును సీఎం అందజేశారు.

### దివ్యాంగులకు 7 వరాలు

ఈ కార్యక్రమంలో చంద్రబాబు దివ్యాంగులకు 7 వరాలను ప్రకటించారు. మహిళల మాదిరిగానే దివ్యాంగులకూ ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల్లో దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేయడం, అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు, ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులలో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు వంటి కీలక హామీలు ఇచ్చారు.

**దివ్యాంగులకు అండగా మా ప్రభుత్వమే**

దివ్యాంగులు బలహీనులు కాదని, విభిన్న ప్రతిభావంతులని సీఎం అన్నారు. పట్టుదలకు వారు చిరునామా అని కొనియాడారు. దివ్యాంగుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న ప్రేమకు నిదర్శనమే రూ.6వేల పింఛను అని గుర్తుచేశారు. గత ప్రభుత్వం దివ్యాంగులను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. అనంతరం పలువురు దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.

## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీకంగా ఉండాలి
- గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీల ఏర్పాటు
- జనసేన ముఖ్యనేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం



**మంగళగిరి,డిసెంబర్3** : జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు

మిగతా 2వ పేజీలో..

## విజయవాడ భవానీపురంలో హైటెన్షన్..

**కూల్చివేతలపై సుప్రీంకోర్టు స్టే**

**విజయవాడ భవానీపురం జోజి నగర్‌లో ఇళ్ల కూల్చివేతలతో తీవ్ర ఉద్రిక్తత**

**భారీ పోలీసు బందోబస్తు మధ్య 16 ఇళ్లను కూల్చేసిన సొసైటీ**

**నిరసనగా రోడ్డుపై బైఠాయించిన బాధితులు, యువకుడి ఆత్మహత్యాయత్నం**



విజయవాడ భవానీపురం పరిధిలోని జోజి నగర్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. న్యాయస్థానం ఆదేశాల మేరకు లక్ష్మీ రామా కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు 42 ప్లాట్లను ఖాళీ చేయించేందుకు భారీ పోలీసు బందోబస్తు నడుమ పొక్లెయిన్లతో తరలివచ్చి 16 ఇళ్లను కూల్చివేశారు. మిగతా ప్లాట్ల యజమానులు, వారి కుటుంబ సభ్యులు తీవ్రంగా ప్రతిఘటించారు. అయితే, సాయంత్రానికి సుప్రీంకోర్టు నుంచి ఊరట లభించడంతో బాధితులు తాత్కాలికంగా ఊపిరి పీల్చుకున్నారు.తమ ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బాధితులు సితార సెంటర్ సమీపంలోని బైపాస్ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించగా, పోలీసులు వెంటనే అడ్డుకున్నారు. నిరసన కారణంగా ట్రాఫిక్ స్తంభించడంతో ఏసీపీ దుర్గారావు, భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. సుప్రీంకోర్టు స్టే ఉత్తర్వులు ఇచ్చిందని న్యాయవాదులు చెప్పినా కూల్చివేతలు కొనసాగించారని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు పేర్కొంటున్నారు. తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు.

**వివాద నేపథ్యం ఇదే..**

సుమారు 20 ఏళ్ల క్రితం స్థల యజమాని, లక్ష్మీరామా కోపరేటివ్ సొసైటీకి మధ్య అగ్రిమెంట్ జరిగింది. అయితే సొసైటీ సభ్యులు రిజిస్ట్రేషన్ చేయించుకోకపోవడంతో యజమాని ఆ స్థలాన్ని 42 మందికి విక్రయించి రిజిస్ట్రేషన్ చేశారు. దీనిపై సొసైటీ పదేళ్ల తర్వాత కోర్టును ఆశ్రయించగా, ఇటీవల వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈ తీర్పు ఆధారంగానే సొసైటీ సభ్యులు నిన్న కూల్చివేతలు చేపట్టారు.ఈ పరిణామాల మధ్య, బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన సర్వోన్నత న్యాయస్థానం, ఇళ్ల తొలగింపు ప్రక్రియను ఈ నెల 31 వరకు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు సాయంత్రానికి వచ్చాయి. దీంతో ఒకే రోజు నాటకీయ పరిణామాల మధ్య బాధితులకు తాత్కాలికంగా ఊరట లభించినట్లయింది.

## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



**న్యూఢిల్లీ,డిసెంబర్** : క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని

మిగతా 2వ పేజీలో..

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దురదృష్కరం

### వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలి: వైఎస్ షర్మిల



విజయవాడ,డిసెంబర్3 ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోనసీమ కొబ్బరి చెట్ల నష్టానికి 'తెలంగాణ ప్రజల దిష్టి తగిలింది' అని చేసిన వ్యాఖ్యలను పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల మధ్య వైషమ్యాలను పెంచుతాయని, ఉప ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతారాహిత్యాన్ని చూపుతు న్నాయని పేర్కొన్నారు. పవన్ వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. పవన్ కళ్యాణ్ వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర-తెలంగాణ మధ్య మళ్లీ ప్రాంతీయ విద్వేషాలను నింపే ప్రయత్నం అంగీకారయోగ్యం కాదని ఆమె అన్నారు. సముద్రం నుంచి పైకివస్తున్న ఉప్పునీటి ప్రవాహం, ప్రత్యామ్నాయ

మిగతా 2వ పేజీలో..

## ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

### అన్నదాతలకు హోంమంత్రి అనిత సూచన



అనకాపల్లి,డిసెంబర్3 : రైతుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హోంమంత్రి అనిత అన్నారు. రైతుల సంక్షేమం లక్ష్యంగా చంద్రబాబు అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు,

మిగతా 2వ పేజీలో..

## వివేకా హత్యపై సిబిఐ కోర్టులో సునీత కేసు

### త్వరగా విచారణ జరపాలని వినతి



**కడప,డిసెంబర్3** : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలని సీబీఐ కోర్టులో ఆయన కూతురు సునీతారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం న్యాయస్థానం విచారణ చేసింది. ఈ క్రమంలో సునీత వేసిన పిటిషన్‌పై వాదనలు పూర్తి అవడంతో తీర్పును రిజర్వ్ చేసింది సీబీఐ కోర్టు. ఈ నెల 10వ తేదీన

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం



మొదటి పేజీ తరువాయి..
పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్ఆర్ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

మొదటి పేజీ తరువాయి..
తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

## అమరావతిలో పచ్చదానికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి..
పూర్తిచేస్తాం. సీజన్‌లో వచ్చే ఫ్లవర్స్ ప్రకారం బ్యూటిఫికేషన్ ఉంటుంది. 22 రోడ్లలో రెండువైపులా బఫర్ జోన్‌లో గ్రీనరీ అభివృద్ధి జరుగుతుంది. రాజధాని రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. 29 గ్రామాల పరిధిలో భూసమీకరణకు రైతులకు ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తాం. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం అని నారాయణ తెలిపారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దురదృష్కరం

మొదటి పేజీ తరువాయి..
చర్యలు చేపట్టకపోవడం, దీర్ఘకాలిక శ్రద్ధ లేకపోవడం వల్ల లక్షల సంఖ్యలో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని ఆమె ఆరోపించారు. అయితే, ప్రభుత్వ వైఫల్యాన్ని దిష్టి మీద రుద్దడం సరికాదు అన్నారు. కొబ్బరి రైతులకు వెంటనే ఉపశమనం కల్పించాలి. కోనసీమ రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని.. ఉప్పునీటి ముప్పును నివారించేందుకు అత్యవసర చర్యలు తీసుకోవాలి. ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలి. రూ.3,500 కోట్లు కేటాయించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. కోనసీమ కొబ్బరి చెట్లపై కూటమి ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి అని షర్మిల పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

మొదటి పేజీ తరువాయి..
రైతులు ప్రకృతి వ్యవసాయానికి మళ్లాలని అన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలం గుడివాడ గ్రామంలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హోంమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని అన్నదాతలకు సూచించారు. రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజవర్గంలో సుమారు 30 వేల మంది రైతులకు రూ. 25 కోట్ల మేర సాయం అందించినట్లు చెప్పారు. తుపానులో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

## వివేకా హత్యపై సిబిఐ కోర్టులో సునీత కేసు

మొదటి పేజీ తరువాయి..
తీర్పు వెల్లడించనుంది సీబీఐ కోర్టు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరిపించేలా సీబీఐకు న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వాలంటూ సునీత న్యాయవాదులు వాదనలు వినిపించారు. తన తండ్రి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపకపోతే అసలైన వ్యక్తులు తప్పించుకునే ప్రమాదం ఉందని పేర్కొన్నారు సునీత. ఇదే కేసులో సప్లమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని సీబీఐ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సునీత తరుపు న్యాయవాది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపితే ఇప్పటివరకు వెలుగు చూడని సంచలన విషయాలు బయటకు వస్తాయని అభిప్రాయపడ్డారు సునీతారెడ్డి.

# ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

మొదటి పేజీ తరువాయి..
టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు. దేశంలో ఎక్కడా కూడా పింఛన్లకు రూ.6 వేలు ఇచ్చే ప్రభుత్వం లేదని.. ఒక్క ఏపీలో మాత్రమే ఉందని చంద్రబాబు నాయుడు అన్నారు. రూ.3 వేల పింఛన్‌ను రూ.6వేలకు పెంచామని గుర్తుచేశారు. 63లక్షల 50వేల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. దివ్యాంగులపై తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ ఇదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు కాబట్టే... అనేక రంగాల్లో రాణిస్తున్నారని చెప్పుకొచ్చారు. బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని వెల్లడించారు. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్‌లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. 'ఏడాదికి రూ.6వేలకోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నాం. బ్యాక్ లాగ్ పోస్టులకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ పొడిగిస్తున్నాం.ఎన్ని అడ్డంకులు ఉన్నా వైకల్యం అడ్డుకాదని ఇక్కడ ఉన్న కొంతమంది నిరూపించారు. అలాంటి ఆదర్శవంతులను అభినందించాలి. ఆశీర్వదించాలి. దృష్టి లోపం ఉన్నా కరుణా కుమారి పట్టుదలతో రాణించి అవార్డు సాధించారు. అంతర్జాతీయ ప్రపంచ కప్ క్రికెట్ 42 పరుగులు సాధించి భారత్‌కు కప్ అందించింది. ఆమె ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివి ఈ స్థాయికి చేరిందంటే నేను గర్విస్తున్నా. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలి. అజయ్ కుమార్ రెడ్డి అర్జున అవార్డు సాధించడం గొప్ప విషయం. కర్ణాటక తరపున ఆడిన దీపిక మన రాష్ట్రంలో పుట్టారు. కంటి చూపు పోయినా అధైర్య పడకుండా క్రికెట్‌లో, వంద మీటర్ల పరుగులో రాణించారు.నేడు మెగాడీఎస్సీ ద్వారా 2వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం సదుపాయం కల్పిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'విశాఖపట్నంలో నేషనల్ సెంటర్ పర్ డిజేబుల్ స్పోర్ట్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. కరుణ కుమారికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున రూ. 5లక్షలు, మరో రూ. 5 లక్షలు, అంధుల క్రికెట్ అసియేషన్ ఒక లక్షతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.15లక్షలు, ఇళ్లు కట్టిస్తున్నాం. అజయ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షలు, ఎసీఏ తరపున లక్ష ఇస్తున్నాం. దీపికకు రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇంద్రధనస్సు రంగుల్లా మీ జీవితాలు బాగుండాలని, ఏడు వరాలు ఇస్తున్నాం. దివ్యాంగులు అందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో గెలుస్తారు.. ఓటమి చెందితే.. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రాధాన్యత ఇస్తాం.ప్రజాసేవకు దివ్యాంగులు అన్ని విధాలా సమర్థులని చెప్పేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఇచ్చేలా దివ్యాంగులకు కూడా రూ.19 కోట్లు కేటాయించి రుణాలు ఇస్తాం. క్రీడల్లో రాణించేలా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. టిడ్కో ఇళ్లు ఎక్కడ ఇచ్చినా.. గ్రౌండ్ ఎ÷-లోర్‌లో ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. వినికిడి లోపం ఉన్న వారికి ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తాం. రెసిడెన్షియల్ విద్యార్థులు ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చి పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతితో సహా అన్ని జిల్లాల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం ఒక భవనం ఏర్పాటు చేస్తాం. విభిన్న ప్రతిభావంతుల భవన్‌లో మీరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. ప్రజా రాజధాని అమరావతిలో స్వేచ్ఛగా తిరిగేలా ఏర్పాట్లు చేస్తాం. మీకు అండగా, తోడుగా నేను ఉంటా.. మిమ్మలను ముందుకు నడిపిస్తా. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లండి.. మిమ్మలను ఆదుకునే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎంత బిజీగా ఉన్నా మీతో మమేకం అయ్యి, మీకు ధైర్యం చెప్పాలనే ఉద్దేశంతోనే ఈకార్యక్రమానికి వచ్చాను. 2019 నుంచ 2024 మధ్య ఎప్పుడైనా ఇలాంటి కార్యక్రమాలు చూశారా.. దివ్యాంగులకు సభ పెట్టారా అని అడుగుతున్నా. ఒక్క రూపాయి అయినా మీకు సాయం చేశారా ఆలోచన చేయండి. దివ్యాంగులపై కక్ష కట్టి దాడులు చేశారు తప్ప.. మిమ్మలను ఆదుకోలేదు. నేను మీకు అండగా ఉంటాను.. తప్పకుండా మీకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూతను ఇస్తుంది' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, పెద్దఎత్తున విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి..
తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

----------

# అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవమ..!





**కర్నూలు:**
జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి జిల్లా న్యాయ సేవాధికార సంస్థసూచనల మేరకు (డిఎల్ ఎస్ ఏ )న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి
సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బి. లీలా వెంకట శేషాద్రి కర్నూలు జిల్లా వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్ల ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాయిస్ ఫాతిమా వారి సమన్వయంతో కర్నూలు కలెక్టర్ ఆఫీస్ నందు గల సునయన ఆడిటోరియం నందు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల విభిన్న విభిన్న ప్రతిభావంతుల తో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై అవగాహన పెంపొందించడం మరియు విభిన్న ప్రతిభావంతుల గౌరవం, హక్కులు మరియు వారికి సహాయ సహకారాలు అందించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం. భారతదేశంలోని జనాభాలో నాలుగు నుండి 8 శాతం మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారు. విభిన్న ప్రతిభావంతుల విద్య కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది, వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక హెల్త్ కేర్ ఆక్ట్ 2017, వైకల్యం ఉన్న పిల్లలకు కళా సాంస్కృతిక మరియు వినోద మార్గాలను ప్రోత్సహించడం మరియు వ్యాప్తి చేయడం, విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అంగవైకల్యానికి కృంగిపోకు ఆత్మ స్థైరాన్ని కోల్పోకు, మానసిక దివ్యాంగులను అపాహేళన చేయకుండా అక్కున చేర్చుకుని ఆదరించండి, వైకల్యం గల ప్రతి వ్యక్తి విద్యకు ఉపాధికి అందుబాటుకు పునరావాసానికి హక్కు ఉన్నది, ప్రత్యేక అవసరాలు గల పిల్లల్ని పాఠశాలల్లో చేర్పించండి వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయండి, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టము 1987, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలను వివరించారు. కర్నూలు జాయింట్ కలెక్టర్ నూరూల్ ఖమర్ మాట్లాడుతూ
"విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం 2025 థీమ్: "సమగ్ర, స్థిరమైన భవిష్యత్ కోసం దివ్యాంగుల నాయకత్వాన్ని విస్తరించడము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, దివ్యాంగుల తల్లిదండ్రులు ,విభిన్న ప్రతిభావంతులు తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికులకు కీలక సూచనలు చేసిన పవన్ కల్యాణ్

**అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలన్న పవన్**

**గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు**

**ప్రతి కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఉండాలన్న పవన్**

**అంతర్గత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఉండాలని సూచన**

జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు.పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో 'కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను సమీక్షించిన పవన్, మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

## రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

మొదటి పేజీ తరువాయి..
అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంతరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బోయ వాల్మీకులను ఎస్. టి. జాబితాలో చేర్చాలని పార్లమెంట్ లో గళమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**పల్లె వెలుగు ఢిల్లీ**



ఆంధ్రప్రదేశ్ లోని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం అనేది చాలా నిర్లక్ష్యానికి గురైన సమస్య అని బుధవారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గలమెత్తారు. లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మన శాసనాలు ఈ శక్తివంతమైన వేటగాళ్ళ గురించి, వారి ఏకైక వృత్తి వేట అని చెబుతున్నాయని, మన శాసనాలు ఈ శక్తివంతమైన వేటగాళ్ల గురించి ప్రారంభమవుతాయని, వారి ఏకైక వృత్తి వేట, ఇప్పుడు అటవీ ఉత్పత్తులను, వ్యవసాయాన్ని సేకరించడం, వారు ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఈ వ్యక్తులను 1871లో క్రిమినల్ ట్రైబల్ చట్టంలో చేర్చారని మనకు గుర్తు చేయడానికి ఇది ఒక కారణమని అన్నారు . 1961లో, భారత డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ కూడా బోయా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని పేర్కొన్నారని లోక్ సభ దృష్టికీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు. 2017లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శాసనసభ, మండలిలో కమిషన్ కూడా ఏర్పాటు చేసి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఏకగ్రీవంగా అసెంబ్లీ ఒక తీర్మానం ఆమోదించిందని ఆమె గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బోయకులస్థులను ఎస్. టి జాబితాలో చేరుస్తామని వాగ్దానం చేసి, రాజకీయ లాభాల కోసం వాటిని ఉపయోగించుకొని, ఇది ఒక రాజకీయ జిమ్మిక్ చర్చ కూడా చేశారన్నారు. పొరుగున ఉన్న కర్ణాటక వంటి రాష్ట్రంలో బోయ వాల్మీకులు ఎస్టీ హోదాను కలిగి ఉన్నప్పుడు, ఇతర రాష్ట్రాలు, కొన్ని ప్రదేశాలు ఎస్సీ హోదాను పొందుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎందుకు ఈ హోదాను పొందకూడదు? అని నిలధీశారు. ఎందుకంటే బోయలు చాలా వెనుకబడిన సమాజం, రోజువారీ జీవితంలో చాలా బాధపడుతున్నారన్నారు. స్పీకర్ మేడం నేను ప్రభుత్వాన్ని ఒక బిల్లును ప్రవేశపెట్టాలని, న్యాయం చేయాలని అభ్యర్థిస్తున్నాను, ఎందుకంటే ఇది రాజకీయపరమైనది కాదు, ఇది న్యాయం, రాజ్యాంగ సమానత్వం యొక్క విషయం ఈ సమాజానికి దయచేసి న్యాయం చేయమని మంత్రిత్వ శాఖను, కేంద్ర ప్రభుత్వాన్ని నేను అభ్యర్థిస్తున్నాను అంటూ లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు.

# "ప్రపంచ ఎయిడ్స్ దినం-2025" సందర్భముగా విద్యార్థులకు అవగాహన ర్యాలీ




**పల్లె వెలుగు కల్లూరు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా ఆద్వర్యంలో కర్నూలు జిల్లా వారు ప్రపంచ ఎయిడ్స్ దినం-2025 సందర్భంగా ఉలింద కొండ గ్రామంలో, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా నందు, ప్రపంచ ఎయిడ్స్ దినం ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉలింద కొండ ఆశ లు, మరియు మహిళలు ర్యాలీగా ,మనవహారం ఏర్పాటు చేసి హెచ్ఐవి పేషెంట్లకు మనోధైర్యాన్నిస్తూ, హెచ్ఐవి రాకుండా ప్రతి ఒక్కరూ పాటుపడతామని, హెచ్ఐవి రహిత జిల్లాను ఏర్పాటు చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఎస్.కె.మెహబూబ్ హుస్సేన్ సి.హెచ్.ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ - క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూరించి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్ఐవి/ఎయిడ్స్ సెక్షన్ 2017 గూర్చి అవగాహన కల్పించారు. ప్రజలు చెడు అలవాట్లకు బానిస కారాదు అని హెచ్చరించడం జరిగింది, బాగా చదువుకుంటే ఉన్నత శిఖరాలకు ప్రతి ఒక్క విద్యార్థి వెళ్ళుతారని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో, ప్రధాన ఉపాధ్యాయ్ ఎ.మహబూబ్ బాషా , ఉపాధ్యాయ్ నే ఉపాధ్యాయ్ లు,విద్యార్థి నే,విద్యార్థులు, సి. శాంత కుమారి ,చైల్డ్ ఫండ్ ఇండియా సిబ్బంది పాల్గొనడం జరిగింది

# రాజకీయ కక్షతో కొత్తపల్లి గ్రామం వైసిపి ఎంపీటీసీ పై దాడి

## ప్రాణాలతో బయటపడ్డ ఎంపీటీసీ హరినాథ్ రెడ్డి



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**

నంద్యాల మండలం ఎన్ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ హరినాథ్ రెడ్డి పై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ముసుగు ధరించి దాడి చేయడం జరిగింది. పొలానికి వెళ్తున్న హరినాధ రెడ్డి పై ముసుగు ధరించిన కొందరు వ్యక్తులు దాడికి పాల్పడగా తలపై గాయాలు, శరీరంపై పలుచోట్ల రక్త గాయాలు అయ్యాయని తెలిసింది. రాజకీయ కక్షతోనే తనపై దాడి చేయడం జరిగిందని, తనకు పోలీసు అధికారులు రక్షణ కల్పించాలని, దాడి చేసిన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని హరినాధ రెడ్డి కోరారు.

# అటవీ ఉచ్చు..గిరి జీవితాల్లో చిచ్చు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 3 :** అటవీ సంపద పరిరక్షణ విషయంలో ఆ శాఖకు చెందిన అధికారులు బిగించే ఉచ్చులో పడి గిరిజన కుటుంబాలు గిలగిలా కొట్టుకుంటున్నాయి. అటవీ శాఖ అధికారులు అటవీ సంపద పరిరక్షణ విషయంలో తీసుకుంటున్న చర్యలు గిరిజన కుటుంబాల జీవనానికి ఆటంకంగా మారింది. కొండ ప్రాంతాలను నమ్ముకొని ఏళ్ల తరబడిగా జీవనం వెళ్ళబోసుకుంటున్న గిరిజన కుటుంబాలు ప్రస్తుతం పూట గడవక కొట్టుమిట్టాడుతున్నాయి. శ్రీశైలం నియోజకవర్గం పరిధిలో ఉన్న బండి ఆత్మకూరు మండలంలోని ఎరుకల కాలనీ,నారాయణపురం, పెద్దదేవలాపురం, ఈర్నపాడు కడమల కాలువ ప్రాంతాలతోపాటు నంద్యాల ఆత్మకూరు ప్రాంతాలలో దాదాపు 2000 కుటుంబాలు బుట్టలల్లుకొని అమ్ముకుంటూ జీవనం సాగించే సాంప్రదాయం అనాదిగా ఉంది. గతంలో సొసైటీల ద్వారా పర్మిట్లు పొందడం తద్వారా కొండ నుండి వెదుర్లు తెచ్చుకొని తడికలు బుట్టలు అల్లుకునే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం సొసైటీల ద్వారా పరిమితులు ఇచ్చే ఉనికి ఉనికి కనుమరుగైపోయింది. కొండ ప్రాంతం నుండి పూచిక పుల్ల అయిన తీసుకపోతే సహించేది లేదంటూ ఓవైపు అటవీశాఖ అధికారులు తీవ్రంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వెదుర్లు తెచ్చినా, తెచ్చిన వాటిని తడికల రూపంలో బుట్టల రూపంలో అమ్మిన పక్షంలో వాటిని స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసుకొని జైలుకు కూడా పంపేందుకు వెనుకాడేది లేదంటూ అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా వారం రోజుల క్రితమే బొలెరో వాహనంలో తడికలు తీసుకొని వెళుతున్న వాహనాన్ని స్వాధీనం చేసుకొని ముద్దాయిలను జైలు కూడా పంపారు. అటవీ శాఖ అధికారుల చర్యల కారణంగా ప్రస్తుతం వన్యప్రాణులు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయని ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితులలో గిరిజన కుటుంబాలు చర్యలతో బెంబేలెత్తిపోతున్నాయి. అటవీ శాఖ చర్యల వల్ల తమ జీవితాలు పూట గడవడం కూడా కష్టంగా మారిందని గిరిజన కుటుంబాలు శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి మొరపెట్టుకున్నాయి. తర్వాత ఫారెస్ట్ కన్సర్వేటర్ను కలసి తమ గోడును వెళ్లబోసు కున్నారు. ఈ విషయంపై సంబం ధిత నంద్యాల డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్ తో మాట్లాడుకోండి అంటూ కన్సర్వేటర్ సూచించి నట్లుగా తెలుస్తోంది. ఈ విష యంపై సదర్ డిఎఫ్ఓకు మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి ఫలితం లేదని గిరిజన పుత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో ముంతా తుఫాను కారంగా తమ జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని, ప్రస్తుతం తమ జీవన పరిస్థితులు దుర్భరంగా మారాయని గిరిజన కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.



**నారా లోకేష్ ను కలిసిన ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు**

ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బైరి ఓంకార్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. శ్రీశైలం నియోజకవర్గం లో వెదురు సంపదకు అటవీ అధికారులు అడ్డుకట్ట వేయడం వల్ల గిరిజన కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను గురించి మంత్రి నారా లోకేష్ కు వివరించారు. బండి ఆత్మకూరు మండలంలో ఎరుకల కాలనీ ఈర్నపాడు కడమల కాలువ పెద్దదేవలాపురం సంత జూటూరు గ్రామాలతో పాటు నంద్యాల ఆత్మకూరు పరిసర ప్రాంతాలలో మేదర్లు గంపలు తడికలను అల్లుకొని అమ్ముకుంటూ జీవనం వెళ్లబోసుకుంటున్నారని మంత్రి లోకేష్ కు వివరించారు. రెండు నెలల కాలం నుండి అటవీశాఖ అధికారులు కొండ ప్రాంతాల నుండి వెదురు తెచ్చుకునేది లేదంటూ ఆంక్షలు విధించడంతో గిరిజన కుటుంబాలు పూట గడవని పరిస్థితులలో ఉన్నాయని వివరించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని మంత్రిలోకే హామీ ఇచ్చారని రాష్ట్ర అధ్యక్షుడు బైరి ఓంకార్ వివరించారు .

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**భూపాలపల్లి డిసెంబర్ 03 పల్లె వెలుగు ప్రతినిధి:**

మల్హార్‌రావు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ బుధవారం మల్హార్‌రావు మండల పరిధిలోని రుద్రారం, యడ్లపల్లి, కొయ్యూరు, కొండంపేట్, వల్లంకుంట, తాడిచర్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో డీసీఎస్ఓ కిరణ్‌కుమార్, తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.సందర్శన సందర్భంగా అదనపు కలెక్టర్ పలు సూచనలు, ఆదేశాలు చేశారు. పీపీసి కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ఎఫ్ఏక్యూ గ్రేడ్ వరి మాత్రమే కొనుగోలు చేయాలని ఇన్‌చార్జీలను ఆదేశించారు. తక్కువ ప్రమాణాల ధాన్యాన్ని స్వీకరించరాదని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు ఆలస్యం లేకుండా తరలించాలనీ, కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు చెల్లింపుల పురోగతి ట్యాబ్‌లో ప్రతిరోజూ తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఆలస్యం లేదా తప్పిదాల కోసం సంబంధిత ఇన్‌చార్జ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.నోటీసు బోర్డు మీద స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.పర్చేజ్ రిజిస్టర్, రైతుల సమాచార రిజిస్టర్‌లను సక్రమంగా, ప్రతిరోజూ అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.పీపీఎసీల వద్ద తాగునీరు నీడ,కొలతల యంత్రాలు,పారదర్శక తూకం పరికరాలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్‌చార్జీలకు స్పష్టం చేశారు. కొనుగోలు కార్యక్రమంలో పారదర్శకత, సత్వర స్పందన, రైతులకు సేవాభావం పిపిసీ ఇన్‌చార్జీల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు.సందర్శనలో గుర్తించిన చిన్నపాటి లోపాలను తక్షణమే సరిదిద్దాలని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వం సూచించిన విధంగా పారదర్శకంగా మరియు వేగవంతంగా కొనుగోలు కార్యకలాపాలు కొనసాగాలని తెలిపారు. కేంద్రాల ఇంచార్జిలు కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా బాధ్యతతో సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# 15 ఏళ్ల తర్వాత ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 3 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ కు ఎట్టకేలకు ఎన్నికలు జరగబోతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది ఉన్న ఫార్మసిస్టులు ఈ ఎన్నికల కోసం 15 సంవత్సరాలుగా ఎదురు చూస్తూ ఉన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే ఈ ఎన్నికల్లో 60 వేల మంది ఫారం శిష్యులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డిసెంబర్ 4వ తేదీ నుండి ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పత్రాలు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపిస్తారు. ఓటర్లు తమకు నచ్చిన ఆరు మంది అభ్యర్థులకు ఎక్స్ మార్కుతో ఓటు వేసి డిసెంబర్ 24 తేదీ నాటికి ఎన్నికల నిర్వహణ కమిటీకి పంపించాల్సి ఉంటుంది. కౌన్సిల్ ఎన్నికల బరిలో 44 మంది అభ్యర్థులు పోటీ పడుతూ ఉన్నారు. వీరిలో నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలంలోని దొరగారి మెడికల్ షాప్ నిర్వాహకులు ఎస్ శివ ఈ ఎన్నికల బరిలో సీరియల్ నంబర్ 30 పై పోటీ పడుతున్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్ అభ్యర్థి శివ మాట్లాడుతూ ఫార్మసీ వ్యవస్థలో పారదర్శకమైన మార్పు, ఉజ్వల భవిష్యత్తు కోరుకునే వారు ఫార్మసిస్టులు అందరూ బ్యాలెట్ పేపర్ లోని సీరియల్ నెంబరు 30 ఎదురుగా ఎక్స్ మార్క్ తో ఓటు వేసి తోటి ఫార్మాసిస్టులతో వేయించి గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి శివ విజ్ఞప్తి చేశారు.

# రేషన్ దారులకు పకడ్బందీగా రేషన్ పంపిణీ

## నాణ్యమైన బియ్యం తో పాటు చెక్కర, జొన్నలు, రాగులు అందజేత

## జనవరి నుంచి స్మార్ట్ కార్డులు ఉంటేనే రేషన్

## జిల్లా కేంద్రంలోని 5 రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన సిఎస్ డిటి

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**



నంద్యాల జిల్లాలోని రేషన్ లబ్ధిదారులకు పకడ్బందీగా రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పౌర సరఫరా జిల్లా కార్యాలయ సిఎస్ డి టి ప్రసాద రావు అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని 5 రేషన్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించి లబ్ధిదారులకు సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న రేషన్ లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యంతో పాటు చక్కెర, జొన్నలు, రాగులు పంపిణీ చేస్తున్నామన్నారు. రేషన్ డీలర్లు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 7:00 వరకు రేషన్ డీలర్లు తమ పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేస్తున్నారన్నారు. రేషన్ సరుకుల పంపిణీ విషయంలో ఎటువంటి తేడాలు వచ్చినా కఠిన చర్యలు తీసుకోవడానికి జిల్లా అధికారులు వెనుకాడరన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ పంపిణీ చేసే బాధ్యత రేషన్ డీలర్లదేనన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డులు ప్రతి లబ్ధిదారుడు త్వరగా తీసుకోవాలని, జనవరి నుంచి స్మార్ట్ కార్డులు ఉంటేనే రేషన్ పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

## బీ.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగుల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



బీ.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగుల ఎదరుకుంటున్న సమస్యలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పార్లమెంటులో ప్రస్థావించారు...పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో భాగంగా జీరో అవర్ లో ఎంపీ మాట్లాడారు...బీ.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగులు ప్రకృతి విపత్తులు, జాతీయ అత్యవసర పరిస్థితులు, కోవిడ్ లాంటి క్లిష్ట సమయాల్లో దేశానికి నిబద్ధతతో సేవలు అందించారన్నారు...విధి నిర్వహణలో ఉద్యోగులు ప్రాణాలు అర్పించినా, వారి సేవలకు గుర్తింపు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు...ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక పరిస్థితులు, వృత్తి పరమైన ఇబ్బందులు ఎదరుకుంటున్నారన్నారు.. థార్డ్ పిఆర్సీ యొక్క న్యాయమైన డిమాండ్లు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండటంతో పాటు, రిటైర్మెంట్ పెన్షన్ల సవరణ ఇంకా పరిష్కారం కాలేదన్నారు...థార్డ్ పిఆర్సీ అమలుకు అవసరమైన అర్హత మినాయింపు ఇవ్వాలని, పెన్షన్ సవరణను లాభ నష్టల పై ఆధారపడకుండా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లకు అనుగుణంగా పెన్షనలను అమలు చేయడంతో పాటు, బీఎస్ఎన్ఎల్ ఏర్పాటుకు ముందస్తుగా డి.ఓ.టి ద్వారా నియామకమైన ఉద్యోగులను సీఈఎస్ నిబంధనలు 1972 ప్రకారం ఒకేసారి ఎంపిక ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఎంపీ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడాన్ని దేశ సేవను గౌరవించడంగా భావించాలని తెలిపారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**- రైతుల పక్షపాతి మన ముఖ్యమంత్రి**
**- ప్రతి రైతును ఆదుకోవడమే లక్ష్యం**
**- దొడ్డనకేరిలో రైతన్న మీకోసం**
**- టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు**

**ఆదోని రూరల్ పల్లె వెలుగు డిసెంబర్ 03**

మండల పరిధిలోని దొడ్డనగిరి గ్రామం లో రైతు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఏర్పాటు చేసిన మీటింగ్ నిర్వహించి రైతన్నా మీకోసం కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు, మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆదోని అబ్జర్వర్ ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పి.యం. కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు వెరసి సంవత్సరానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం అని అన్నారు.ఆగస్టు 2న 2025న మొదటి విడతగా 46,85,838 రైతుల ఖాతాల్లో రూ.3174.43 కోట్లు (కేంద్ర%ఌ% రాష్ట్ర నిధులు) జమ చేశాం. రెండో విడతగా నవంబరు 19, 2025న 46,85,838 రైతుల ఖాతాల్లో రూ. 3135.01 కోట్లు (కేంద్ర %ఌ% రాష్ట్ర నిధులు) జమ చేయడం జరిగింది.90% సబ్సిడీ పై బిందు సేద్యం ఉద్యాన రైతులకు డ్రిప్ నీటిపారుదల సౌకర్యాన్ని విస్తృతంగా వినియోగించుకునే వెసులుబాటు కల్పించేందుకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం ఉన్న రాయితీని 100 శాతానికి, రాయలసీమ, ప్రకాశం జిల్లాల రైతులకు 90 శాతానికి, కోస్తా జిల్లాల్లోని రైతులకు 70 శాతానికి పెంచాం. 2024-25 లో 1,63,545 హెక్టార్ల విస్తీర్ణంలో 1.50 లక్షల మంది రైతులకు కొత్తగా ఈ పథకాన్ని అమలు చేసి రూ.1654 కోట్లు లబ్ధి చేకూర్చాం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారి ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పిం చేందుకు హెక్టారుకు రూ. 50 వేల చొప్పున 30 వేల మంది రైతులకు ఇచ్చింది. అలాగే సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా: సూపర్ సిక్స్ హామీ ల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోకి తెచ్చాం. 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ చేశాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి-ఉచిత బస్సు, దీపం-2, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 20 లక్షల ఉద్యోగాలు, మెగా డిఎస్సీ, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సర్పంచ్ పార్వతమ్మ, రంగస్వామి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, జె శంకర్, రామస్వామి, రంగన్న, మండల అధ్యక్షులు శివప్ప, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, బసవరాజు, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, లోకనాథ్ రెడ్డి, వీరేష్, గిడ్డయ్య, నాగరాజు, సయ్యద్, అన్వేష్, వీరేంద్ర, శకన్న, రాము, శంకర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**గడివేముల పల్లె తెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా మండలంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం భవిత సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారులు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్, మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ముఖ్య అతిధులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు, సమాజంలో దివ్యాంగులు అంటే ఒక చిన్న చూపు చూడకుండా అందరితోపాటు సకలంగులు అందరూ కలిసిమెలిసి విధంగా ఉండాలని ఆ విధంగా వెళితే అందరికీ మంచి చేసిన వారం అవుతాం, భవిత సెంటర్ ఉపాధ్యాయులు (ఐఇఆర్పిఎస్) పక్కిర్ సాహెబ్ మాట్లాడుతూ సి డబ్ల్యూ డి ఆక్ట్ 2016 చట్టం ప్రకారం దివ్యాంగులలో ఇప్పటికే 21రకములు సంబంధించిన దివ్యాంగులు ఉన్నారు, దివ్యాంగులు అంటే సమాజంలో ఒక చిన్న చూపు చూడకుండా వారిలో కూడా నాణ్యత ప్రావీణ్యమైన విద్యను అభాశించి మంచి మంచి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి ప్రైవేటు రంగాలలో కూడా మేము అందరితో పాటు సమానంగాను అంటూ మంచి చదువులు చదివిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. సి డబ్ల్యూ ఎస్ ఎన్ ఆటలు ఆటల పోటీలలో అందరితో సమానంగా ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ పాఠశాల చెందిన డి మౌలాలి పదవ తరగతి ఉర్దూ మీడియం అనే విద్యార్థికి జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థికి గోల్డ్ మెడల్ కూడా సాధించడం ఒక ఘనమైన విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగుల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎమ్మార్సీ సిబ్బంది భవిత, సహచర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు..

## భోజనంలో మండలి సభ్యుల నియామకం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 3:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామంలో ని శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానమునకు సంబంధించి మండలి సభ్యుల నియామకం బుధవారం నిర్వహించారు. నంద్యాల డివిజనల్ తనిఖీ అధికారి పి హరిచంద్ర రెడ్డి దేవస్థానం ఆవరణంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. దేవస్థానానికి చైర్మన్గా ఎస్ శ్రీనివాసులను ఎన్నుకున్నారు. సభ్యులుగా ఎన్. సుధాకర్ రెడ్డి,ఎస్ ఎర్రన్న, ఏ పెద్ద స్వామి,ఎం పెద్ద సుబ్బరాయుడు, వి అనసూయ,బి రాములమ్మ, ఏసురత్నమ్మ ల తో పాటు యజ్ఞరామయ్య ను ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ బి మల్లేశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు

**సంత జూటూరులో**

సంత జుటూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించి ధర్మకర్తల్లిధర్మకర్తల మండలి సభ్యుల నియామకం జరిగింది. దేవస్థానానికి చైర్మన్ గా కె నాగ శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకున్నారు. సభ్యులుగా పి బాల రంగన్న, చిన్న శేషన్న, బి రాములమ్మ,సి పార్థసారథి,శ్రీ జయలక్ష్మి ఎం రఘునాథరెడ్డిలను ఎన్నుకున్నారు సభ్యులుగా సుబ్రహ్మణ్య గౌతమ కుమార శర్మను ఎన్నుకున్నారు నంద్యాల డివిజనల్ తనిఖీ అధికారి తనిఖీ పి హరిచంద్ర రెడ్డి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

## అరుణాచలంలో మహాదీపోత్సవం సందడిలో మార్కెట్ ప్రసాద్ దర్శనం

### భరణి దీపాల వెలుగుతో తిరువన్నామలై కాంతుల హోరు

**పల్లె వెలుగు అరుణాచలం**



తిరుకార్తిక మహాదీపోత్సవాలను పురస్కరించుకొని బుధవారం తెల్లవారుజామున తిరువన్నామలై శ్రీ అరుణాచలేశ్వర స్వామి దేవస్థానంలో శాస్త్రోక్తంగా పూజాక్రతువులు నిర్వహించారు. ఉదయం 3 గంటలకు ప్రత్యేక పూజలు పూర్తయ్యాక ఆలయ అర్చకులు పవిత్ర భరణి దీపాన్ని వెలిగించి భక్తుల దర్శనార్థం బయటకు తీసుకువచ్చారు. శివుని ఐదు ముఖాలను సూచిస్తూ ఐదు భరణి దీపాలు వెలిగించడం ఈ మహోత్సవ ప్రధాన విశేషం. "అరుణాచల శివ..అరుణాచల శివ..." నినాదాలతో పరిసరాలు భక్తి జ్వాలలతో మార్మోగాయి. ఈ సందర్భంగా దేవస్థానం పరిసరాలు దీపాల కాంతులతో కళకళలాడగా, మహాదీపం దర్శించేందుకు వేలాదిమంది భక్తులు భారీగా తరలివచ్చారు. కుటుంబాలతో పాటు యాత్రికులు పెద్దఎత్తున వచ్చి స్వామివారి దివ్యదర్శనం పొందారు. మార్కెట్ ప్రసాద్ దర్శనం ప్రత్యేక ఆకర్షణ మహాదీపోత్సవం సందర్భంగా ప్రముఖులు కూడా తిరువన్నామలైకి చేరుకున్నారు. ఈ క్రమంలో మార్కెట్ ప్రసాద్ స్వయంగా ఆలయానికి వచ్చి మహాదీపాన్ని దర్శించుకున్నారు. భక్తులతో కలిసి క్యూలో నిలబడి దివ్యదర్శనం చేయడం భక్తులలో ఆనందాన్ని నింపింది. ఆయన రాక ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తిరువన్నామలై గిరిశిఖరంపై వెలిగిన మహాదీపం, దీపాల వెలుగులు, భక్తుల రద్దీఈ సమస్తం ప్రాంతమంతా ఆధ్యాత్మిక ఉత్సాహంతో కదిలిపోయేలా చేసింది.

## మానసిక ఆరోగ్యం పౌష్టికాహారంపై అవగాహన సదస్సు




**నంద్యాల , డిసెంబర్ 03 . (పల్లె వెలుగు ):** నంద్యాల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మూడవరోజు స్పెషల్ క్యాంపును వడ్డుగండ్ల గ్రామం నందు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు. స్పెషల్ క్యాంపులో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం మరియు పౌష్టికాహారం మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత అనేది ఆరోగ్యానికి తొలి మెట్టు అని, మనసు బలంగా ఉంటేనే శరీరం బలంగా ఉంటుంది, మనకు లభించే శక్తి మొత్తం ఆహారం నుంచే వస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మరియు గ్రామస్తులకు ఆరోగ్య భద్రత నియమాలు మరియు జాగ్రత్తలపై ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సహకారాలు అందిస్తుంది

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి డిసెంబర్ 03 పల్లె వెలుగు ప్రతినిధి:**

దివ్యాంగులు ఎన్ని అడ్డంకులు ఉన్నా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ సివిల్, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అఖిల, ఎస్పి సంకీర్త్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సహకారాలు అందిస్తోందని తెలిపారు. సదరం సర్టిఫికెట్లు జారీతో పాటు 'భవిత' కేంద్రాల ద్వారా విద్యా నైపుణ్యాభివృద్ధికి.కృషి చేస్తున్నామని అన్నారు.ఇటీవల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో దివ్యాంగులు అద్భుత ప్రతిభ కనబరిచారని ప్రశంసిస్తూ, శాఖల ద్వారా అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. మీ అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి అని, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.తదుపరి న్యాయ సహకార సంస్థ చైర్మన్ అఖిల మాట్లాడుతూ వైకల్యం ఉన్న అనేక మంది దివ్యాంగులు చిత్రకళ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలుస్తున్నారు. దివ్యాంగుల హక్కులకు సంబంధించి కోర్టుకు వచ్చే దివ్యాంగులకు న్యాయవాదిని ఏర్పాటు చేసి పూర్తి న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. నేను చేయలేను అనే భావనను వదిలి, పాజిటివ్ ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ దివ్యాంగులు డిజేబుల్ కాదని డిపెండబుల్ అన్నారు.దివ్యాంగులకు ప్రతిబంధకాలు విజయానికి అడ్డంకులు కావని, టాలెంట్ విషయంలో దివ్యాంగులు ఇతరులకంటే ఏమాత్రం తీసిపోరని తెలిపారు. లోపాలను గుర్తుచేసుకుంటూ ఆగకుండ,అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగాలన్నారు. దివ్యాంగులలో అసాధ్యాన్ని సాధించే శక్తి ఉందని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీఆర్డిఓ బాలకృష్ణ, హెచ్ఎమ్ఆర్టీ సంస్థ అధ్యక్షురాలు కే. రజిత, ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు అయిలి మారుతి, పారా ఒలంపిక్స్ జిల్లా అధ్యక్షులు కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ 75 మందికి జరిమానా



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ (IPS) ఆదేశాల మేరకు, డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం, మరియు మైనర్ డ్రైవింగ్ వంటి నిబంధనల ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ తనిఖీల్లో నిబంధనలు పాటించని సుమారు 75 మంది వాహనదారులను గుర్తించి వారికి జరిమానా విధించారు. అలాగే, పట్టుబడిన వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై కౌన్సెలింగ్ నిర్వహించారు. హెల్మెట్ లేని వాహనదారులచే అక్కడికక్కడే హెల్మెట్లు తెప్పించుకున్న తర్వాతే వారిని పంపించడం విశేషం. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేనిచో కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ హెచ్చరించారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి డిసెంబర్ 03 పల్లె వెలుగు ప్రతినిధి:**

భూపాలపల్లి పట్టణం కారల్ మార్క్స్ కాలనీ లోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో 11వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే జీఎస్సార్ అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. పూజారులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# హిందీ ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

దొర్నిపాడు డిసెంబర్ 3 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని కిష్టిపాడు, కొత్తపల్లె జడ్పీ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కూలు అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు మండల విద్యాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించితాత్కాలిక ప్రాథమిక నియమకాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు, దరఖాస్తు ఫారములు ఎం,ఈ,ఓ కార్యాలయంలో పొందవచ్చు అన్నారు, దరఖాస్తు తో పాటు అర్హత ధ్రువపత్రాలజిరాక్స్ కాపీలను జతపరచాలన్నారు, దరఖాస్తులు ఈనెల 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపుఎం,ఈ,ఓ కార్యాలయంలో అందజేయాలన్నారు, నియామక పొందిన వారికి నెలకు 12,500 గౌరవ వేతనం ఉంటుందన్నారు

# గోరంట్ల అంగన్వాడీ కేంద్రం పని తీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్

## సక్రమంగా విధులను నిర్వహించని అంగన్వాడీ టీచర్ ఫాతిమా ను విధుల నుండి తొలగించాలని ఆదేశం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కోడుమూరు మండలం అంగన్వాడీ కేంద్రం పని తీరు పట్ల జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు..సక్రమంగా విధులను నిర్వహించని అంగన్వాడీ టీచర్ ఫాతిమా ను విధుల నుండి తొలగించాలని కలెక్టర్ ఐసీడీఎస్ పిడి విజయను ఆదేశించారు. బుధవారం కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న టేక్ హెూమ్ రేషన్ , పిల్లలకు అందిస్తున్న పాలు, గుడ్లు తదితర పదార్థాలను, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ రిజిస్టర్లను పరిశీలించి, అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పదార్థాల స్టాక్ కు, రిజిస్టర్ లకు పొంతన కుదరకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్ లో 1309 గుడ్లు స్టాక్ ఉన్నాయని, మిగిలినవి గర్భవతులకు పంపిణీ చేసినట్లు ఉండగా, ఫిజికల్ గా కేంద్రంలో 1584 గుడ్లు ఉన్నాయని గుర్తించారు. గత నెల 3 వ వారం, 4 వ వారం లో వచ్చిన గుడ్లను పూర్తి స్థాయిలో టేక్ హెూమ్ రేషన్ కింద గర్భిణి, బాలింతలకు పంపిణీ చేయకుండా ఎందుకు అలాగే నిల్వ ఉంచారని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను ప్రశ్నించారు.. టేక్ హెూమ్ రేషన్ రిజిస్టర్ కూడా సక్రమంగా మెయింటైన్ చేయకుండా ఉన్నారని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ పని తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు...అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ, పిల్లలు హాజరుకానప్పటికీ 100 శాతం అటెండెన్స్ వేశారని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రీ స్కూల్ కిట్స్ ను చూసి, వాటిని వాడనట్లు కలెక్టర్ గుర్తించారు. పిల్లలు యాక్టివ్ గా లేరని కనీసం ఏ, బి, సి, లు కూడా చెప్పలేకపోతున్నారని, పిల్లలకు ఏమి పాఠాలు



నేర్పిస్తున్నారని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను ప్రశ్నించారు.. పిల్లలతో ఏమీ రాయించకుండా పిల్లలకి ఏమి పాఠాలు చెప్తున్నారని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ పని తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వయస్సు కు తగిన ఎత్తు, బరువు లేని పిల్లలు ఎంత మంది ఉన్నారని, సంబంధిత రిజిస్టర్ చూపించాలని కలెక్టర్ అంగన్వాడి టీచర్ ను ఆదేశించగా, సంబంధిత రిజిస్టర్ మెయింటైన్ చేయకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు... సక్రమంగా విధులను నిర్వహించని అంగన్వాడీ టీచర్ ఫాతిమా ను విధుల నుండి తొలగించాలని కలెక్టర్ ఐసీడీఎస్ పిడి విజయను ఆదేశించారు. అంగన్వాడి సూపర్వైజర్ లు వెరిఫై చేయకుండా ఏమి చేస్తున్నారని అంగన్వాడి సూపర్వైజర్ కి నోటీస్ ఇవ్వాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..అంగన్వాడి కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ వైద్యశాలలను తహసిల్దార్ లు, ఎంపిడిఓ లు ఖచ్చితంగా సందర్శించాలని కలెక్టర్ ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపిడిఓ లను ఆదేశించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, తహసిల్దార్ నాగరాజు, సిడిపిఓ వరలక్ష్మి, సూపర్వైజర్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# పులిమద్ది గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం- గ్రామ సభలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్





పల్లె వెలుగు నంద్యాల రూరల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నంద్యాల మండలం, పులిమిద్ది గ్రామంలో "రైతన్న మీకోసం – గ్రామ సభ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ హాజరయ్యారు. వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త పథకాలు, పంటల సాగులో మెళకువలు, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు మరియు వ్యవసాయానికి సంబంధించిన అనేక అంశాలపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగిందని. కొత్త వ్యవసాయ పద్ధతులు మరియు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించామన్నారు. ప్రభుత్వ రాయితీలు మరియు సహాయక చర్యల గురించి రైతులకు వివరించడం జరిగిందని.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ గ్రామ సభ ద్వారా రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. ఈ గ్రామ సభలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఎమ్మార్వో శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, వ్యవసాయ శాఖ ఏవో ప్రసాద్, పులిమద్ది గ్రామ టిడిపి నాయకులు అమర్నాథ్ రెడ్డి, సర్పంచ్ రఘురాం రెడ్డి, క్లస్టర్ చంద్రారెడ్డి, పోలూరు జేయుడు, చాపరేవుల భూపాల్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగం వల్ల భవిష్యత్ అంధకారం అవుతుంది

**- డా.కె.వేణుగోపాల్, సీఈఓ సెట్కూరు**






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మత్తుపదార్థాలు వ్యసనం – పర్యవసానాలు, సైబర్ క్రైమ్ అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా!! కె.వేణుగోపాల్ గారు మాట్లాడుతూ యువతకు సిగరెట్లు, మద్యపానం సేవించడం అనేది ఫ్యాషన్ గా అలవాటు అవుతున్నదని, ఈ అలవాట్లే ముదిరిపోయి డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారని, డ్రగ్స్ వినియోగిస్తున్నారని తెలిస్తే వ్యక్తిగత సంబంధాలు, బంధువులు, స్నేహితులు కూడా దూరం అవుతారని, డ్రగ్స్ వినియోగం వల్ల భవిష్యత్ అంధకారం అవుతుందని డ్రగ్స్ ఉపయోగం వల్ల యువత మరియు సమాజం మీద పడుతున్న దుష్ఫలితాలను వివరించారు . ప్రోహిబిషన్ & ఎక్సైజు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి యం.మంజుల గారు మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాలు మానవ అవయవ వ్యవస్థలు ముఖ్యంగా మెదడు, గుండె, కాలేయం మొదలగునవి దెబ్బతింటాయని, రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కావున డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని, డ్రగ్స్ / మత్తు పదార్థాలు వినియోగించిన లేదా డ్రగ్స్ సరఫరా చేస్తూ దొరికిన కఠిన శిక్షలు పడతాయనని, మీకు దగ్గరలో డ్రగ్స్ అమ్ముతున్న తెలిస్తే పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. తదుపరి శ్రీమతి జె.లక్ష్మి గారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల సరఫరా వెనుక ఉన్నవారిని సామాజికంగా బహిష్కరించాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్రీ షైక్షావాలి గారు మాట్లాడుతూ యువత చదువుకునే వయసులో చదువు పై మాత్రమే మనసు లగ్నం చేయాలని, చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సూపరింటెండెంట్ శ్రీ డి. శ్యాంబాబు గారు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు .డా.కె.వేణుగోపాల్, సీఈఓ సెట్కూరు పాల్గొన్నారు



## పత్రికా ప్రకటన

ఈరోజు కౌతాల మండలంలో వివిధ గ్రామాల్లో రైతన్న మీకోసం సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కౌతాల మండల వ్యవసాయ అధికారి కుమ్మలనూరు మరియు హోల్వి గ్రామాల్లో రైతన్న మీకోసం సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది ఇందులోని ముఖ్యాంశాల్లో పంచ సూత్రాల గురించి వివరించి తదుపరి గ్రామాలలో ఉన్న సమస్యలను ఐడెంటిఫై చేసి వాటిని ఏ విధంగా అధిగమించాలి వాటి వాటి కొరకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలి అనేది రైతులతో చర్చించి ముఖాముఖి నిర్వహించి దానితోపాటు ఆత్మ వారి సౌజన్యంతో మేలైన యాజమాన్య పద్ధతుల పై రైతులకు శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.

ఇట్లు
మండల వ్యవసాయ అధికారి కౌతాళం

## బ్యాంక్ తిమ్మయ్య పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



**పల్లె వెలుగు నంద్యాల**

నంద్యాల టౌన్ 21వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ (టిడిపి) సీనియర్ నాయకులు బ్యాంకు తిమ్మయ్య పుట్టినరోజు వేడుకలు నూనెపల్లెలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంక్ తిమ్మయ్యకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం, మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో బ్యాంక్ తిమ్మయ్య కేక్ కట్ చేసి తన పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకున్నారు. పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తిమ్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డ్ కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల పట్టణంలోని స్థానిక నూనెపల్లె మార్కెట్ యార్డ్‌లో ప్రాంగణానికి భద్రత మరియు రక్షణ కల్పించడంలో కీలకమైన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌కు కాంపౌండ్ వాల్ నిర్మించడం వలన ఇక్కడ జరుగుతున్న వ్యాపార కార్యకలాపాలకు, రైతులకు మరియు నిల్వ చేసిన సరుకులకు పూర్తి భద్రత లభిస్తుందని తెలిపారు. ఈ నిర్మాణంతో నూనెపల్లె మార్కెట్ యార్డ్‌కు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమానికి, స్థానిక అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కల్పన , గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, 21 వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి , మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, గుద్దేటి వెంకటేశ్వర్లు, జెపి , బ్యాంకు తిమ్మయ్య, మంజుల సుబ్బరాయుడు, మిద్దె ఉసేని , రంగ ప్రసాద్, స్వామి నాయక్, వడ్డే జనార్ధన్, వడ్డే నాగేశ్వరరావు మరియు స్థానిక నాయకులు, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, వ్యవసాయ అధికారులు, రైతు ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతన్నల కోసం ప్రజా వేదిక

### దొడ్డనగిరి గ్రామంలో రైతన్న మీకోసం ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించడం అయినది గ్రామస్థాయిలో రైతులతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవడం ముఖ్య అతిథులుగా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 3**

ఆదోని మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో ఈరోజు "రైతన్న మీకోసం ప్రజా వేదిక"కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆదోని మండల వ్యవసాయ అధికారి బి.వి.జి. సుధాకర్ దొడ్డనకేరి రైతు సేవ కేంద్రంలో కార్యక్రమంలో పాల్గొని రైతు సోదరులతో రాబోయే మూడు సాగు సీజన్లకు సంబంధించిన వ్యవసాయ కార్యచరణ ప్రణాళికపై విశదంగా చర్చించారు. అదేవిధంగా ఆదోని వ్యవసాయ సహాయ సంచాలకులు బి. బాలవర్ధి రాజు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో రైతులతో పరస్పర చర్చలు నిర్వహించి గ్రామ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చుకోవడం, కాలానుగుణ పంటల సాగు పాటించడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కురుబ/కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, గ్రామ సర్పంచ్, వివిధ శాఖల అధికారులు, గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

### విజేత మండల సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 3**

ఆదోని మండల విజేత మండల సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈసమావేశంలో ఎంపీడీవో నాగరాజు, ఏపీఓ కృష్ణమూర్తి, ఏపీఎం ఈరన్న, ఎంపీపీ పంపాపతి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గుడిసె కృష్ణమ్మ,సెక్రెడ్ ఏరియా కోఆర్డినేటర్ రామాంజనేయులు,ఆర్డిటి ఏటీఎల్ కృష్ణయ్య ,సెక్రెడ్ మాజీ సిఓ బాలరాజు,అడ్వకేట్ మహమ్మద్ హైదర్ అలీ,ఆలూరు సాయి మండల సమాఖ్య అధ్యక్షులు రామాంజనేయులు, విజేత మండల సమాఖ్య అధ్యక్షులు దుగ్గప్ప, ఉపాధ్యక్షులు హనుమంతు రెడ్డి, హాజరుకావడమైనది. వచ్చిన మండల ఏపీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లోన ప్రతి ఒక్క వికలాంగునికి జాబ్ కార్డు తప్పక ఉండవలెనని తెలియపరిచారు జాబు కార్డు అప్లై చేసిన తక్షణమే మరియు మరుసటిరోజే మీకు ఇవ్వడం జరుగుతుంది అని తెలియపరిచారు పండ్ల మొక్కల్లో గాని ఉన్నతిలో స్కిల్స్ గాని ఇవన్నీ మీరు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగినది. అదేవిధంగా ఏపిఎం ఈరన్న గారు మాట్లాడుతూ వెలుగు ద్వారా మీరు ప్రతి ఒక్కరూ స్త్రీ నిదైతేనేమి బ్యాంకు లోన్లు అయితేనేమి మీరు సక్రమంగా సంఘాలు జరుపుకుంటూ మీరు ఆ ఆర్థిక ప్రయోజనాలు పొందవలసిందిగా కోరుతున్నాము మేము ఎప్పుడు మీకు సహకరిస్తామని తెలియపరిచారు. అదేవిధంగా మాజీ ఎంపీపీ పంపాపతి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని మీరు అందిపుచ్చుకోవాలని తెలియపరచడం జరిగినది. ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ ఎన్డీఏ కూటం కూటమి



ద్వారా మీకు ప్రతి ఒక్క అవకాశాలు పెన్షన్లు అయితేనేమి తర్వాత మీకు ఏమైనా అవసరాలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే నేను ప్రతి ఒక్కటి తీరుస్తానని తెలియపరుస్తానని చెప్పడం జరిగినది. సెక్యూరి సంస్థ గతంలోన మాకు గ్రామాలలో వికలాంగులు అంటే తెలియని పరిస్థితిలో సంఘాలుగా ఏర్పాటుచేసి సమాఖ్యలుగా ఏర్పాటు చేసి ఈ రోజు ఈ స్థాయికి మమ్మల్ని నడిపించిన సెక్రెడ్ సంస్థకు మేము ధన్యవాదాలు అని విజేత మండల వికలాంగుల సమావేశ అధ్యక్షులు దుగ్గేప్ప.. ఉపాధ్యక్షుడు హనుమంత్ రెడ్డి తెలియజేశారు తెలియపరిచా ఉపాధ్యక్షుడు హనుమంత్ రెడ్డి తెలియజేశారు. అదే విధముగా సెక్రెడ్ కోఆర్డినేటర్ రామాంజనేయులు ఆర్డిటి ఎటిఎల్ కృష్ణయ్య మాట్లాడుతూ మీరు గ్రామాల్లో ఉన్న సంఘాలుగా సమైక్యలుగా బలపడుతూ మీ హక్కులు 2016 వికలాంగుల హక్కులు చట్టాన్ని మీరందరూ ఐకమత్యంతో ఉంటూ ఆ చట్టాన్ని అమలుపరిచే విధంగా చేస్తే ఉద్యోగము ఉపాధి అన్ని పొందగలుగుతారని తెలియపరచనము జరిగినది. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న గ్రామాల్లో ఉన్న వికలాంగుల సంఘాలు సభ్యులందరూ పాల్గొని విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నడి పించడం జరిగినది అందరికీ ప్రతి గ్రామంలో వికలాంగులందరికీ ధన్య వాదా లు తెలుపు కుంటాము. ఈ నాగరాజు,మల్లికార్జున, రాఘవేంద్ర, వీరాం జినేయు లు, అనంత రత్న, ఈరమ్మ, ఈరన్నాశెట్టి,వీరేష్, రాజశేఖర్,ఇస్మాయిల్,శేఖర్ పాల్గొన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

### సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి



**భూపాలపల్లి డిసెంబర్ 03 పల్లె వెలుగు ప్రతినిధి:**

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి బుధవారం పలిమెల మండల కేంద్రంలోని సర్వాయిపేటలో నామినేషన్లు పరిశీలన, మహదేవపూర్ మండలంలోని అంబటపల్లి, ఎల్కేస్వరంలలో నామినేషన్లు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాలను నిశిత పరిశీలన చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలలో సౌకర్యాలు, నామినేషన్‌ల స్వీకరణ విధానాన్ని సమీక్షించారు. ఆర్.ఓ., ఏఆర్ఓలతో నామినేషన్ పత్రాల పరిశీలన, రికార్డుల నిర్వహణ, నమోదు అభ్యర్థులకు అందించే మార్గదర్శకాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎఫ్ ఎస్ టి బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని, స్వాధీనం చేసుకున్న వస్తువులు, చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి అమలులో పటిష్ట పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

## ప్రభుత్వ భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి డిసెంబర్ 03 పల్లె వెలుగు ప్రతినిధి:**

ఆసుపత్రి భవనాల నిర్మాణానికి స్థల సమస్య ఉన్న ప్రాంతాలపై కాటారం సబ్ కలెక్టర్,భూపాలపల్లి ఆర్డీఓకు నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతీ రాజ్, టీజీఈడబ్ల్యూఐడీసీ, ప్రణాళిక శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న పనులు, పురోగతి, నిధుల వినియోగం, భౌతిక ప్రగతి వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య కళాశాలల్లో రూ.75 లక్షల వ్యయంతో చేపడుతున్న అదనపు తరగతి గదుల భవనం త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. ఈ భవనం చాలాకాలంగా నిర్మాణంలో జాప్యం జరుగుతోందని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే కృటికల్ కేర్ కేంద్రాన్ని జనవరి నెలలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిబ్బంది సమయ పాలన పాటించాలని, పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ బాబూరావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ ప్రసాద్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి డిసెంబర్ 03 పల్లె వెలుగు ప్రతినిధి:**
పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనులు, భవిత కేంద్రాలు నిర్వహణ, మరుగుదొడ్లు, చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ సదుపాయాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రెవెన్యూ, విద్యా, ప్రణాళిక టిజి ఈడబ్ల్యు ఐడిసి, పీఆర్ ఇంజినీరింగ్, ప్రణాళిక శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి పనుల్లో ఎటువంటి ఆలస్యం జరుగకుండా వేగంగా పూర్తి చేయాలన్నారు.నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా మరుగుదొడ్లు మరియు భవిత కేంద్రాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సివిల్ పనుల పురోగతిని రోజువారీగా మానిటర్ చేసి, పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలు వారి చదువు వాతావరణాన్ని మెరుగుపరిచేలా ఉండాలని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువుల్లో పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, టిజిఈడబ్ల్యూ ఐడిసి ఈఈ అరుణ్ కుమార్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం




**పాణ్యం డిసెంబర్ 3 పల్లె వెలుగు:**
మండల కేంద్రంలో బుధవారం భవిత సెంటర్ నందు విభిన్న ప్రతి భావంతుల దినోత్సవం మండల విద్యాధికారి కోటయ్య కార్యక్రమమును నిర్వహించారు. విద్యాధికారి కోటయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ మూడో తారీకు జరుపుకునే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నాడు వికలాంగుల హక్కులు గౌరవం శ్రేయస్సును ప్రోత్సహించడం లక్ష్యంగా చేసుకోవాలని అలాగే వారి హక్కులను సాధించుకోవాలని, భవితా సెంటర్ కు చిన్నారులను వచ్చేటట్లు చేయవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉన్నదని వారి ఉజ్వల భవిష్యత్తును పెంపొందించాలని , ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ రోజు ఊదా రంగును స్వీకరించడం ద్వారా వ్యక్తులు మరియు సంస్థలు వికలాంగుల కోసం కలుపు గోలుతనం సమానత్వాన్ని ప్రోత్సహించడానికి తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయని తెలిపారు.హెడ్మాస్టర్ ఫయాజుద్దీన్ మాట్లాడుతూ దీర్ఘకాలిక శారీరక మానసిక మేదో బలహీనతలు కలిగిన వారు వివిధ అడ్డంకులతో సంకర్షణ చెందుతూ ఇతరులతో సమానంగా సమాజంలో వారి పూర్తి ప్రభావంతమైన భాగస్వామ్యానికి ఆటంకం కలిగించకుండ ఉండాలని తెలిపారు.విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి 4% రాయితీలను అలాగే ట్రాన్స్పోర్ట్ ,ఎస్కార్ట్ ,హెూమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ , స్టైఫండ్, స్కాలర్షిప్స్ మొదలైనటువంటి పథకాలను,గ్రహణ మోరి ,గ్రహణశ్శుల, కాక్లియర్ ఇంప్లాంటేషన్, స్టెమ్ సెల్ థెరపీ మొదలైన ఆపరేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు వారి తల్లిదండ్రులు,శివ సాయి ప్రసాద్,సంపూర్ణ రావు ఐఆర్టీలు, కృష్ణ ప్రియ సీఆర్పీలు శివప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారుల అదుపులో అనుమానితులు..

**మహానంది, పల్లె వెలుగు**
మహానంది మండలంలో పులి గోర్ల విషయంపై మంగళవారం అర్ధరాత్రి కొంతమంది అనుమానితులను అటవీ శాఖ, స్పెషల్ పార్టీ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. మండలంలో పులిగొర్ల అమ్మకాలు జరుగుతున్నాయన్న అనుమానంతో దాదాపు 7మందిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విక్రయాల్లో అటవీ శాఖకు చెందిన ఉద్యోగులు, కొంతమంది వ్యక్తుల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది.పులి గోర్ల అమ్మకం విషయంలో విభేదాలు రావడంతో ఈ విషయం బయటికి పొక్కినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో అటవి శాఖ ప్రత్యేక అధికారుల బృందం అనుమానితులను గోప్యంగా విచారణ చేపడుతున్నట్లు తెలుస్తోంది. దీంట్లో అటవీ శాఖ అధికారుల ప్రమేయం కూడా ఉన్నట్లు మండలంలోని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విచారణలో పూర్తిస్థాయి వివరాలు తెలియాల్సి ఉంది.

# కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూసి నష్టపోతున్న రైతులు

**బేతంచర్ల డిసెంబర్ 3(పల్లెవెలుగు )**
బేతంచెర్ల మండలంలో అన్నిగ్రామాలలో రైతులు పండించిన మొక్కజొన్న, పంటను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దత్తు ధరకు క్వింటాం క్వింటాం2400 కొనాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, మండల కార్యదర్శి రామ్మోహన్, అధ్యక్షులు సిహెచ్ మద్దిలేటి స్వామి రైతులతో కలిసి అగ్రికల్చంYAO విజయ కుమార్ రెడ్డీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వీరు మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న క్వి%శీ%టం 1700కు అమ్ముకొని దళారుల చేత మోసపోతున్నారని,మండలంలో రైతులు తుపాన్ వల్ల చాలా నష్టపోయారు కనీసం పెట్టుబడి వచ్చే పరిస్థితిలేదన్నారు. ఎంబాయ్, రుద్రవరం, బైనపల్లి గ్రామాలలో ని అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారని మండలంలో ఉద్యానవన పంటలకు సంబంధించిన అధికారి మండలంలోనే లేదని, ప్రభుత్వం ఉద్యానవన పంటలను ఆదుకోవాలని తెలియజేశారు. మండలంలో తుఫాన్ వల్ల వేరుశనగ, కంది,పత్తి,ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటనలకే తప్ప జిల్లాలో ఏ మూలన కొనుగోలు కేంద్రాల్లో పెట్టే పరిస్థితి కనిపించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని తొందరగా కొనుగోలు



కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. Ao గారు మాట్లాడుతూ మండలంలో 60 వేల టన్నులకు ప్రతిపాదన పెట్టామని త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని . వేరుశనగ వేసుకునే రైతులకు జిప్సం అందుబాటులో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గోకారి భాషా ,వలి,మధు తదితరులు పాల్గొన్నారు.

# పందులను పశువులను టౌన్ కు దురంగా ఉంచాలి

**బేతంచెర్ల (పల్లె వెలుగు) డిసెంబర్ 3ప్రతినిధి**



బేతంచెర్ల పట్టణ పరిసర ప్రాంతల ప్రజలు, రైతులు పందుల వల్ల వెట్టిగా విడిచిన పశువుల వల్ల పంటలకు నష్టం వాటిల్లడం ఒక వంతైతే,పాదాచారులు, వాహన దారులు స్కూళ్లకు వెళ్లి వచ్చే విద్యార్థులతో పాటు ప్రజలు, ప్రయానికులు ప్రమాదాలతో పాటు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నరని, బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ దృష్టికి గత చాలా కాలం నుండి తెలియ జేస్తున్నారు.ఈ విషయంపై కమిషనర్ పందులు, వెట్టిగా విడిచిన పశువుల యజమానులను పిలిపించి, వారికి సమస్యలను తెలియజేశారు. ఈ సమస్యలకు యజమానుల నుండి సరైన సమాచారం రాక పోవడం వల్ల, స్పందించిన కమిషనర్ బుధవారం నాడు, తుదిగా 48 గంటలలోపు పశువులను, పందులను, పట్టణానికి దూరంగా తరలించక పోతే, పట్టణ అధికారులు ప్రత్యక్ష జోక్యం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కనుక ఇప్పటికైనా వాటి యజమానులు విషయం తెలుసుకొని, ఊరి బయటకు తరలించాలని ప్రకటన ద్వారా తెలిపారు.

# ఈర్నపాడులో వెల వెల బోయిన గ్రామసభ అధికారులు లేక వెను తిరిగిన రైతులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 3 :** ఈర్నపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం రైతులు లేక వెలవెలబోయింది. గ్రామంలో రైతన్న మీకోసం గ్రామసభ బుధవారం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఒకరోజు ముందుగానే ప్రకటించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు హాజరవుతున్నట్లు కూడా ప్రకటించారు. మధ్యాహ్నం 12:00 దాటినప్పటికీ అధికారులు ఎవరూ రాకపోవడంతో అటు రైతులు అధికార పార్టీకి చెందిన నాయకులు నిట్టూర్పు విడిచారు. తర్వాత తాపీగా వచ్చిన వ్యవసాయ అధికారులు సభను నిర్వహిస్తారని అందరూ అనుకున్నారు. సమావేశంలో పాల్గొనాల్సిన జిల్లా వ్యవసాయ అధికారి పక్కనే ఉన్న ఓంకార పుణ్యక్షేత్రానికి దైవదర్శనానికై వెళ్లిపోయారు. దీంతో ఈర్నపాడులో గ్రామసభలో కూర్చున్న రైతులతో పాటు అధికార పార్టీకి చెందిన నాయకులు పడిగాపులు కాచి వేసారి పోయి అక్కడి నుండి వెళ్లిపోయారు. అధికారులు వచ్చింది గ్రామ సభ నిర్వహించడానికి లేక సమావేశం సాకుతో దైవ దర్శనానికి వచ్చారా అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమావేశం ముగిసిన తర్వాత దైవదర్శనం చేసుకుంటే సరిపోయేది కదా అంటూ రైతులు నిట్టూర్పు విడిచారు. తర్వాత ఓంకారం నుండి ఈర్నపాడు గ్రామ సభకు వచ్చేసరికి రైతులెవరూ లేకపోవడంతో అధికారులు ఖంగు తినాల్సి వచ్చింది. సభలో రైతుల కంటే వ్యవసాయ శాఖకు చెందిన సిబ్బందే ఎక్కువగా కనిపించారు. వారితోనే జిల్లా వ్యవసాయ అధికారి సమావేశం ముగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచ సూత్రాలలో జీవి ఏ పెరిగి రైతులకు పెట్టుబడి తగ్గి వ్యవసాయం గిట్టుబాటుగా ఉంటుందని అన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని అన్నారు తర్వాత ముఖ్యమంత్రి పాల్గొన్న రైతన్న మీకోసం వర్క్ షాప్ ను దూరదర్శన్లో వీక్షించారు రబీలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని చిరుధాన్యాలు ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలని రైతులకు సూచించారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏవి?**
ఖరీఫ్ సీజన్లో రైతులు తాము పండించిన ధాన్యాన్ని సరియైన గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ 20 రోజుల క్రితమే వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలను వ్యవసాయ శాఖ అధికారులు తుంగలో తొక్కారు. జాయింట్ కలెక్టర్ ఆదేశించినప్పటికీ ఆయన ఆదేశాలను ఎవరూ పాటించలేదు. గత ఏడాది కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో వ్యవసాయ శాఖ వివక్ష ప్రదర్శించింది. ఈ ఏడాది కూడా ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వ్యవసాయ శాఖ గుర్తించిన అధికారులు అలసత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మహానంది మండలంలో 'రైతన్న.. మీకోసం'



**మహానంది, పల్లె వెలుగు**
మహానంది మండలంలోని బుక్కాపురం, బొల్లవరం, నంది పల్లె, గాజులపల్లె, తమ్మడపల్లె తదితర గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో 'రైతన్న.. మీకోసం' కార్యక్రమం బుధవారం అధికారులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో స్థూల నికర ఆదాయం పెంచడం పెంచడంతో పాటు, పశు పోషణ,నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఆహార ప్రాసెసింగ్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టి సారించిందన్నారు. సన్న చిన్న కారు రైతులకు బిందు సేద్యం ద్వారా 90 శాతం సబ్సిడీ ద్వారా బిందు సేద్యం పరికరాలు, ఎం ఎస్ పి ,ఎం ఐ ఎస్ ద్వారా రైతు పంటను కొనుగోలు చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఆచార్య ఎన్జీరంగా ప్రిన్సిపల్ జయలక్ష్మి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రద్దీకారణంగా డిసెంబరు 8 వరకు స్పర్శ దర్శనం నిలుపుదల

**పల్లె వెలుగు శ్రీశైలం**
భక్తుల రద్దీ కారణంగా డిసెంబరు 8వ తేదీ వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని పూర్తిగా నిలుపుదల చేశామని ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సంయుక్తంగా తెలియజేశారు. కాగా జ్యోతిర్ముడి ధరించిన శివదీక్షా భక్తులకు మాత్రం ఈ నెల 5వ తేదీ వరకు విడతల వారిగా అనగా ప్రతి రెండుగంటలకు ఒకసారి స్పర్శదర్శనానికి అనుమతించడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీన కార్తీకమాస శివదీక్షా విరమణ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈ నెల 5వ తేదీ వరకు శివదీక్షా విరమణ కార్యక్రమం కొనసాగించబడుతుందన్నారు. అందుకే జ్యోతిర్ముడి ధరించిన శివదీక్షా భక్తులకు మాత్రమే స్పర్శదర్శనం కల్పిస్తున్నామన్నారు. ఈ నెల 6,7, 8 తేదీలలో కూడా భక్తులరద్దీ కొనసాగే అవకాశం ఉందన్నారు. అందుకే 8వ తేదీ వరకు కూడా స్పర్శదర్శనం ఆన్లైన్ టిక్కెట్ల జారీని కూడా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈ మూడురోజులు భక్తులందరికీ కూడా కేవలం శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరుగుతోందన్నారు. డిసెంబరు 8వ తేదీ వరకు సిఫారసు లేఖల ద్వారా వచ్చేవారికి కూడా స్పర్శదర్శనానికి అవకాశం ఉండదన్నారు. సర్వదర్శనం క్యూలైన్లలోని సాధారణ భక్తులకు ఎక్కువ సమయం వేచివుండకుండా ఉండేందుకుగాను ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అలంకార దర్శనం ఏర్పాటు వలన భక్తులందరు కూడా సులభతరంగా శ్రీస్వామివారిని దర్శించుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. అయితే డిసెంబరు 5 తేదీ వరకు మాత్రం శ్రీస్వామివారి గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. భక్తులు ఈ మార్పును గమనించాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# మా గ్రామాలను ఆ మండలంలో కలప వద్దు

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



ఆదోని రూరల్ పల్లె వెలుగు డిసెంబర్ 03

ఆదోని మండలాల విభజన ప్రక్రియలో భాగంగా బుధవారం కర్నూలు కలెక్టర్ సిరి పర్యటించారు. ఇందులో భాగంగా 16 గ్రామల ప్రజలు పట్టణంలోని సబ్ కలెక్టర్ ఆఫీస్ కు చేరుకొని వారి డిమాండ్లను విన్నవించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదోని మండలం నాలుగు మండలాలుగా విభజించాలని అనేకసార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు విన్నవించినట్లు తెలిపారు. కానీ జిల్లా అధికారులు పక్షపక్షంగా ఆదోని మండలం రెండు మండలాలుగా ఒకటి పెద్ద హరివనం, రెండు ఆదోని మండలం విభజించి ప్రకటించారని అలాగే పెద్ద హరివనం మండలానికి చాగి, నారాయణపురం, నాగనాతనహళ్లి, ధనాపురం, బసాపురం గ్రామాలను 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద హరివనం మండలం %ఎబ% కలపడం విడ్డూరమని అన్నారు. అలాగే ఆ మండలానికి సంబంధించిన 16 గ్రామాలు వ్యతిరేకిస్తున్నాయని ఇందుకు నాలుగు రోజులుగా ఉద్యమాలే నిదర్శనమని ఆయన అన్నారు. కావున మీరు ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా విభజించడం సరికాదని, అన్ని గ్రామాల ఆమోదయోగ్యంతో తీర్మానించి విభజించాలని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మహానంది, పల్లె వెలుగు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నంద్యాల జిల్లా సర్వ శిక్ష అభియాన్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మాధవి లత పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురంలోని జడ్పీ పాఠశాల పీటీఎం సమావేశం 5 తేదీన జరిగే ప్రణాళికలు తయారు చేయుటకు సమావేశం నిర్వహించారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ..పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచిగా, సుచిగా ఒండి అందించాలని తెలిపారు.ప్రతి విద్యార్థికి హెూ లిస్టిక్ కార్డు ను పంపించడం, విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులతో చర్చించాలన్నారు.ఈ కార్యక్రమంలో అలెస్కో కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేత్ర వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం




పల్లె వెలుగు డిసెంబర్ 03

గ్రామీణ ప్రాంతమైన నల్లచెలిమలలో యువత ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని గ్రామ పెద్దలు అన్నారు. దేవనకొండ మండలంలోని నల్లచెలిమల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నంద్యాల శాంతిరాం హాస్పిటల్ కంటి డాక్టర్లు సహకారంతో నల్లచెలిమల యూత్ బుధవారం ఈ శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ వైద్య శిబిరామని గ్రామ యువకులు తెలిపారు. ఈ శిబిరంలో నంద్యాల శాంతిరాం హాస్పిటల్ కు చెందిన వైద్య బృందం డాక్టర్ స్వామి, రామ్ స్వామి నాయక్ 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 10 మందికి క్యాటరాక్ట్ చికిత్సలు అవసరంగా గుర్తించి, 10 మందిని చికిత్స నిమిత్తం నంద్యాల శాంతిరాం హాస్పిటల్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య, ఆలయ ధర్మకర్త సూర్య నారాయణ రెడ్డి, ఉప ధర్మకర్త పట్నం ప్రవీణ్ కుమార్, నరసింహ శెట్టి, నరసింహులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో మహా క్షేత్రంలో శివదీక్ష స్వాముల భక్తుల రద్దీ కొనసాగుతుంది

**శ్రీశైలంలో శివ దీక్ష భక్తులకు విడతలవారీగా స్వర్శ దర్శనానికి అనుమతి**

**శ్రీశైలంలో శివదీక్షల విరమణకు భారీగా తరలివస్తున్న శివ స్వాముల భక్తులు**

**శివ స్వామి భక్తులతో క్యూలైన్లన్నీ కిటకిటలాడుతున్నాయి**

**శివ స్వామి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఈవో ఎం శ్రీనివాసరావు**

పల్లె వెలుగు శ్రీశైలం



యాంకర్ పార్ట్ :నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో శ్రీశైల మహా క్షేత్రంలో శివదీక్ష భక్తుల రద్దీ కొనసాగుతుంది కార్తీక మాసంలో శివ దీక్షలు భక్తులు జ్యోతిర్ముడులు సమర్పించేందుకు భారీగా శ్రీశైలంకు తరలి వస్తున్నారు శివ దీక్ష భక్తులకు దేవస్థానం అధికారులు ఉచితంగా మల్లికార్జున స్వామి స్పర్శ దర్శనం కల్పిస్తున్నారు భక్తులతో ఆలయ క్యూ లైన్ లన్నీ కిటకిటలాడుతున్నాయి ఈనెల 5 తేదీ వరకు జ్యోతిర్ముడి కలిగిన శివదీక్ష భక్తులకు స్పర్శ దర్శనం కల్పించనున్నారు శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి దేవస్థానంలో శివదీక్ష ఇరుముడి స్వాములు సందడి నెలకొంది కార్తీక మాసం సందర్భంగా భారీగా శివ దీక్షను స్వీకరించిన భక్తులు సుమారు 45 రోజులు నిష్ఠతో దీక్షను స్వీకరించిన శివ స్వాములు ఇరుముడితో శ్రీశైలం చేరుకుంటు శివదీక్ష స్వాముల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక క్యూ లైన్ ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటూ వారి మొక్కులను తీర్చుకుంటు న్నారు. అనంతరం శ్రీశైల క్షేత్రానికి తూర్పు దిక్కున ఉన్న శివదీక్ష శిబిరాలలో జ్యోతి ఇరుముడిని సమర్పించి దీక్షను విరమిస్తున్నారు. శ్రీశైలం ఆలయం అధికారులు జ్యోతి ఇరుముడి కలిగిన శివ భక్తులకు విడతలవారీగా స్వర్శ దర్శనాన్ని కల్పిస్తున్నారు.అలాగే క్షేత్రానికి వస్తున్న శివదీక్ష స్వాముల కోసం ఆలయ ఈవో ఎం శ్రీనివాసరావు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ అధికారులకు సూచన చేస్తున్నారు.

# హనుమన్ రథోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు



పల్లె వెలుగు రాయదుర్గం ఇంచార్జ్ ఆంజనేయులు రాయదుర్గం తాలూకాలోని అన్ని మండలాల్లో సంబంధిత గ్రామాల్లో వెలిసిన ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగం గానే నేమా కల్లులో వెలిసిన ఆంజనేయ స్వామి దేవస్థానంలో అదేవిధంగ మురడి గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ ప్రతి ఏటా మేము ఇలాంటి సందర్భాల్లో భక్తిశ్రద్ధలతో దర్శించుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు

# కర్షకుడు కష్టం తెలుసుకునే రైతన్న మీకోసం



హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 03

మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని గురువారం గ్రామ ఆర్ ఎస్ కె లో ఏర్పాట్లు చేసినట్లు వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన కార్యక్రమాన్ని వీక్షించి రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతును రాజును చేసేందుకు ప్రతిపాదించిన భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పి.యం. కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు సంవత్సరానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఆగస్టు 2, 2025న మొదటి విడతగా 46,85,838 రైతుల ఖాతాల్లో రూ.3174.43 కోట్లు (కేంద్ర%ఆ% రాష్ట్ర నిధులు) జమ చేశాం. రెండో విడతగా నవంబరు 19, 2025న 46,85,838 రైతుల ఖాతాల్లో రూ. 3135.01 కోట్లు (కేంద్ర %ఆ% రాష్ట్ర నిధులు) జమ చేయడం జరిగిందని, అదేవిధంగా 90% సబ్సిడీ పై బిందు సేద్యం ఉద్యాన రైతులకు డ్రిప్ నీటిపారుదల సౌకర్యాన్ని విస్తృతంగా వినియోగించుకునే వెసులుబాటు కల్పించేందుకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం ఉన్న రాయితీని 100 శాతానికి, రాయలసీమ, ప్రకాశం జిల్లాల రైతులకు 90 శాతానికి, కోస్తా జిల్లాల్లోని రైతులకు 70 శాతానికి పెంపా. 2024-25 లో 1,63,545 హెక్టార్ల విస్తీర్ణంలో 1.50 లక్షల మంది రైతులకు కొత్తగా ఈ పథకాన్ని అమలు చేసి రూ.1654 కోట్లు లబ్ధి ప్రభుత్వం చేకూర్చిందన్నారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ కర్షకుడి కష్టం తెలుసుకునే రైతన్న మీకోసం కార్యక్రమం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారి ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు హెక్టారుకు రూ. 50 వేల చొప్పున 30 వేల మంది రైతులకు ఇచ్చింది. సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా: సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోకి ప్రభుత్వం తెచ్చిందన్నారు. 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ ప్రభుత్వం చేసిందన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి-ఉచిత బస్సు, దీపం-2, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 20 లక్షల ఉద్యోగాలు, మెగా డిఎస్సీ, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తనయుడు గిరిమల్ల , ఏఈఓ విరూపాక్షి, వివిఏ రాజు నాయక్, కుటమి నాయకులు నబీ రసూల్, పూజారి రామలింగ, తాయప్ప, బ్రహ్మయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై స్పెషల్ డ్రైవ్: ఆటోలు, బైకులపై కొరడా



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ (IPS) ఆదేశాల మేరకు, డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ రహదారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రధానంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులపై, అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న (ఓవర్ లోడింగ్) వారిపై పోలీసులు దృష్టి సారించారు. నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులకు ఈ సందర్భంగా చలానాలు విధించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ క్రమబద్ధీకరణ మరియు ప్రమాదాల నివారణ కోసమే ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఆదర్శ వివాహం చేసుకున్న దివ్యాంగులకు ఘన సన్మానం





భూపాలపల్లి డిసెంబర్ 03 పల్లె వెలుగు ప్రతినిధి:

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆదర్శ వివాహం చేసుకున్న దంపతులకు బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జడ్జి అఖిల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో గణపురం మండలం పరశురాం పల్లి గ్రామానికి చెందిన జిట్టబోయిన ప్రశాంత్ రమ, ఉడుత తిరుపతి లక్ష్మి దంపతులు ఉన్నారు. తమను సన్మానించిన ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.





## కమ్మవారిపల్లెలో యన్ యస్ యస్ స్పెషల్ క్యాంపు.

**పోరుమామిళ్ల డిసెంబర్ 3 (పల్లె వెలుగు)**

నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగం - 1 కో ఆర్డినేటర్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక కమ్మవారిపల్లెలోని ప్రాథమిక పాఠశాలలో స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంను ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యుల్ డేవిడ్ రాజ్ ప్రారంభించి విద్యార్థులకు యన్ యస్ యస్ వాలంటీర్కు ఉండవలసిన లక్షణాలు సమాజం పట్ల వారి బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. యన్ యస్ యస్ కో ఆర్డినేటర్-1 కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ ఈ స్పెషల్ క్యాంపు వారం రోజుల పాటు కమ్మవారి పల్లె గ్రామంలో నిర్వహించడం జరుగుతుందనిప్రతి రోజు ఒక్కో రకమైన పనిని గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి రోజున విద్యార్థులు పాఠశాల ప్రాంగణంను, పరిసరాలను శుభ్రపరిచి విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ స్పెషల్ క్యాంపులో పాల్గొనే వాలంటీర్లకు మధ్యానం భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యస్ ప్రకాష్ రావు,యన్ యస్ యన్ విభాగం-2 కో ఆర్డినేటర్ మల్లిఖార్జున, అధ్యాపకులు, నరసింహ రెడ్డి, గురమ్మ,ఎంబడి ఈశ్వరయ్య, రవిచంద్ర, గిడియోన్ బాబు మరియు యన్ యస్ యన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆదోని నూతన జిల్లాగా ఏర్పాటుకు జనసేన పార్టీ మద్దతు.

**తెర్నేకల్ వెంకప్ప జనసేన పార్టీ ఇంచార్జి ఆలూరు నియోజకవర్గం**





**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 3**

ఆదోని నూతన జిల్లాగా ప్రకటించాలని కోరుతూ బుధవారం ఆదోని పట్టణంలో ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి కర్నూలు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సురేష్ బాబు, ఆదోని నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప, పత్తికొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజశేఖర్ మద్దతు తెలిపారు.అనంతరం జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప మాట్లాడుతూ ఆదోని జిల్లా చేస్తే పశ్చిమ ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని, ఆదోని ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు జనసేన పార్టీ మద్దతుగా ఉంటుందని, పశ్చిమ ప్రాంతాల అభివృద్ధి, ఆదోని ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళుతాని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**సులోచనమ్మ జిన్నింగ్ ఫ్యాక్టరీ(బత్తిని అభిరామ్ కాటన్స్) ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఏ. సిరి.**



**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 3**

ఈరోజు ఆదోని పట్టణంలో సులోచనమ్మ జిన్నింగ్ ఫ్యాక్టరీ సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఏ.సిరిమాట్లాడుతూ పత్తి కొనుగోలు సమయంలో పత్తి నాణ్యత పరిమాణం13 శాతం లేదా 14 శాతం ఉన్నా కూడా కొనుగోలు చేయాలని సిసిఐ సిబ్బందికి సూచించారు.అదేవిధంగా అధిక వర్షాల వల్ల ప్రతి నాణ్యత లోపిచ్చిందని కలెక్టర్ అన్నారు తెలిపారు. రైతులు తెచ్చిన పత్తిని సకాలంలో కొనుగోలు చేసి రైతులను ఇబ్బందుల గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. రైతులు నాణ్యమైన పత్తిని ముఖానికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

## ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేరిస్తే ఒప్పుకోము.

**గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్. ఎస్టీ జాబితాలో ఇతర కులాల్ని చేర్చే నిర్ణయాన్ని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి వెంటనే ఉపసంహరించుకోవాలి.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

బోయ వాల్మీకులు బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తీసుకొచ్చిన ప్రస్తావనాన్ని వెంటనే మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు.బుధవారం నంద్యాల పట్టణంలోని స్థానిక జిపిఎస్ కార్యాలయం నుండి ఆయన ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ అట్టడుగునా నివసిస్తున్న గిరిజనులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి గాని ఇతర కులాలను చేర్చి గొంతు కోసే నిర్ణయాలను మానుకోవాలన్నారు. అది గిరిజనుల గొంతుకోసే నిర్ణయమని, అది రాజ్యాంగ విరుద్ధమని గిరిజన జాతిని అంతం చేసేందుకు ఎంపీ బైరెడ్డి శబరి తీసుకున్న నిర్ణయం విడ్డూరంగా ఉందని తెలిపారు. అభివృద్ధి చెందిన బీసీ కులాలను ఎస్టీ జాబితాలో చేరిస్తే గిరిజనుల జీవన విధానంపై ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలు తీసుకున్నవారు అవుతారని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా గిరిజనులను ఒక బంతిలా తీసుకొని ఆడుకుంటున్నారే గాని మమ్మల్ని మనుషులుగా చూడడం లేదని తెలిపారు. ఏ ప్రభుత్వం వచ్చినా గిరిజనులపైనే పడి వారి జీవన విధానంపై ప్రభుత్వాలు వివక్షత చూపుతున్నారని వాపోయారు. గిరిజనులకు విరుద్ధంగా కేంద్రమంత్రికి ఎంపీ బైరెడ్డి శబరి వినతి పత్రం సమర్పించడం సమంజసం కాదని అన్నారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఎక్కువ శాతం గిరిజనులే ఉన్నారని విషయాన్ని మీరు మర్చిపోయినట్లు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న గిరిజనులను ఆదుకొని 10% రిజర్వేషన్ను పెంచాలని కోరారు.

## వార్షిక ఆదాయ లక్ష్యాలను అధిగమించండి.







**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా విభాగాలకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను వంద శాతం అధిగమించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆదాయ వనరుల పెంపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఆదాయం తెచ్చిపెట్టే శాఖల్లో వనరుల వినియోగం, పర్యవేక్షణ, లక్ష్య సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేపట్టిన అంశాలపై తరచూ సమీక్షలు నిర్వహించి లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖలో గత ఏప్రిల్ నుండి నవంబర్ మాసం వరకు నిర్ణయించిన 596.63 కోట్ల లక్ష్యాన్ని అధిగమించి 640.86 కోట్లు సాధించడమే కాకుండా 7.14 శాతం వృద్ధి రేటు నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలిన నెలల్లో కూడా ఈ వేగాన్ని కొనసాగించి ఆదాయం మరింత పెంచాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్‌కు సూచించారు. మైనింగ్ శాఖ పనితీరును పరిశీలించిన కలెక్టర్, వార్షిక లక్ష్యం 530 కోట్లు కాగా నవంబర్ వరకు కేవలం 143 కోట్లు మాత్రమే సాధించారని శాఖలో ఉన్న లోపాలను తక్షణం సరిచేయడంతో పాటు చెక్‌పోస్టులను బలోపేతం చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం నుండి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని ఆదాయాన్ని పెంచి లక్ష్యాన్ని చేరుకునేందుకు మైనింగ్ శాఖ అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. కార్యకలాపాలు నిలిచిపోయిన 102 మైనింగ్ యూనిట్లను పునఃప్రారంభిస్తే ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు.

అలాగే వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా తదితర శాఖలకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ ఆదాయాలను వృద్ధి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదాయం సృష్టించే వనరులపై అధికారులు నిరంతర పర్యవేక్షణ సాగించాలని, లక్ష్యాల సాధనలో ఎట్టి రాజీ లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం.








**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల లో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ రాఘవయ్య, ఎంఈఓ 2 లక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, మరియు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం పద్మావతమ్మ పాల్గొని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే కేక్ కట్ చేయించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగుల కు అవగాహన పెంపొందించడానికి వైకల్యాలు ఉన్న వ్యక్తుల గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం మద్దతును సమీకరించడానికి డిసెంబర్ మూడవ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వారికి గుర్తింపు రోజు గా గుర్తించి అంగవైకల్యం మానసికంగా, శారీరకంగా ఏదో ఒక లోపం ఉంటే వారి నీ అంగవైకల్యం ఉన్నవారీగా, దివ్యాంగులుగా గుర్తించి ప్రభుత్వం వారికి ఎన్నో భవిత కేంద్రాలు మరియు పాఠశాలలను ఏర్పాటు చేసి వారు చదువుకొనుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతే కాకుండా దివ్యాంగులకు అంగ వైకల్యం ఉన్నవారికి ప్రభుత్వం చొరవ తీసుకొని పెన్షన్ కూడా ఏర్పాటు చేస్తుందన్నారు. దివ్యాంగులు వారి మేధా శక్తితో ఆటల పోటీలలోనూ, ఉన్నత విద్యలో రాణించి ఐఏఎస్ అధికారులు గా జిల్లాలలో రాణిస్తున్నారు. ఈ స్థాయిలో వారు ఉన్నారంటే వారి తల్లిదండ్రులకు వారిపట్ల తీసుకున్న శ్రద్ధ అని చెప్పవచ్చు అన్నారు. నేడు చూసినట్లయితే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న హుజ్మతుల్లా అనే విద్యార్థి కర్నూల్లో జరిగినటువంటి జిల్లా స్థాయి షాట్ ఫుట్ క్రీడలో తన ప్రతిభ కనబరిచి గెలుపొందినందుకు మెడల్ తో పాటు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పెన్షనర్లకు హెల్త్ కార్డులపై మెరుగైన వైద్యం అందించాలి







## బద్వేల్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నూతన చైర్మన్-డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

**బద్వేల్ డిసెంబర్ 3 (పల్లె వెలుగు )**

కడప జిల్లా బద్వేల్ ఆర్‌ఆర్ పట్టణంలో ఈరోజు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కూటమి పార్టీల అగ్ర నేతలు భారీ సంఖ్యలో హాజరై నూతన బాధ్యతలు స్వీకరించిన వారికి అభినందనలు తెలిపారు.వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా బిజెపి పార్టీకి చెందిన నారిశెట్టి సుప్రజ, వైస్ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా జనసేన పార్టీకి చెందిన చిన్నీ సుబ్బారావు, తెలుగుదేశం పార్టీకి చెందిన కోడికూతల శివశంకర్, కొలిశెట్టి నాగరాజు, అదనంగా కూటమి పార్టీలకు చెందిన పలువురు నేతలు ప్రమాణ స్వీకారం చేసి తమ పదవీ బాధ్యతలు చేపట్టారు.అనంతరం నూతన బాధ్యులను ఉద్దేశించి కూటమి నేతలు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి, మార్కెట్ పారదర్శకత, వ్యవసాయ రంగం బలోపేతానికి కట్టుబడి పనిచేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శశి భూషణ్ రెడ్డి, కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కొనిరెడ్డి విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాసులు, అలాగే స్థానిక కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్సార్ నాయకులను ఆరోగ్య పరిస్థితి అడుగు తెలుసుకున్న,,, మాజీ పార్లమెంటు సభ్యులు బుట్టా రేణుక ,,,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 3**



ఎమ్మిగనూరు పట్టణం రెండో వార్డ్‌లో నివసిస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ బి.యన్ నాగరాజు ని, ఆయన అనారోగ్యంపై పరామర్శించేందుకు కర్నూలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక , సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ మరియు నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి సందర్శించారు.

నాగరాజు చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని రేణుకమ్మ ఆకాంక్షించారు.నాగరాజు పార్టీ కోసం చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, పూర్తిస్థాయి ఆరోగ్యంతో త్వరలోనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధికి తన సేవ కొనసాగించాలని ఆమె సూచించారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తామని రేణుకమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు కామర్ది నాగేశప్ప, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మధుబాబు, 2వ వార్డ్ కౌన్సిలర్ గడిగే అంపమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాషా, జెరుబండి రగువీర, 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర, 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లీ, 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బసిరెడ్డి, బి.ఎన్. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.








## పదవి విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలు తీర్చాలి
## మిగిలిన కాంట్రాక్టు ఉద్యోగులు 7000 మందిని రెగ్యులరైజ్ చేయాలి
### ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎ విద్యాసాగర్

**భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 3 పల్లె వెలుగు**

గత ప్రభుత్వంలో చట్టపరంగా ఉద్యోగులు పొందాల్సిన బకాయిలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం దశలవారీగా చెల్లించేందుకు ఏపీ ఎన్జీవో సంఘం చేపట్టిన ఆందోళన కార్యక్రమాలే కారణమని ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా సంఘం అడ్ హక్ కమిటీ ఏర్పాటు కార్యక్రమం భీమవరం త్యాగరాజ భవన్ లో బుధవారం నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న విద్యాసాగర్ మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్స్ అనేకం గత ప్రభుత్వం నుంచి పేరుకుపోయిన నేపథ్యంలో ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడానికి ఏపీ ఎన్జీజీవో సంఘం బాధ్యత తీసుకుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సుమారు 11,000 కోట్ల రూపాయలు ఉద్యోగుల ఖాతాలో జిపిఫ్, ఏపీజిఎల్ఐ, రిటైర్ అయిన ఉద్యోగులకు ఇప్పించడటం, అదే విధంగా సిపిఎస్ ఉద్యోగులకి పెండింగ్ బకాయిలు సుమారు 3,200 కోట్ల రూపాయలను ప్రాన్ అకౌంట్స్ లో జమ చేసేలా కృషి చేసిన సంఘం ఏపీ ఎన్జీజీవో సంఘం తమదేనని గుర్తు చేశారు. అపరిష్కృతంగా ఉన్న ఉన్న నాలుగు డిఏలలో ఒక డిఏను, పెన్షనర్లకు డిఆర్ ని ఇప్పించగలిగామని తెలిపారు.ముఖ్యంగా 12 వ పి ఆర్ సి కమిటీ ఏర్పాటు చేయాలని.. పెండింగ్ డి ఏ లను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎప్పట్నుంచో ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్సుమెంట్ విధానం అమలు చేస్తున్నారని.. హెల్త్ కార్డ్స్ సరిగా వినియోగం లోకి రావటం లేదని దీని వలన ఉద్యోగ వర్గం తీవ్రంగా నష్టపోతున్నారనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం శుభ పరిణామం అన్నారు. హెల్త్ కార్డ్స్ సక్రమ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేశారని విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా 2004 కి ముందు నోటిఫికేషన్ లో నియామకం అయిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం కొనసాగించే విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం 10,280 మందికి క్రమబద్ధీకరణ చేస్తామని కేవలం 2,800 ఉద్యోగులనే క్రమబద్ధీకరణ చేసారని, మిగతా వారిని కూడా క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ, వార్డ్ సచివాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పెన్షనర్లకు గత ప్రభుత్వం తొలగించిన అడిషనల్ క్వాంటామ్ ఆఫ్ పెన్షన్ తగ్గించారని దాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేసారు...కార్యక్రమం ముందుగా భీమవరం పాత బస్ స్టాండ్ నుంచి బైక్ ర్యాలీతో పెద్ద ఎత్తున ఉద్యోగుల తో జరిగింది. త్యాగరాజ భవన్ వరకు రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిడి.వి. రమణ లను ఉద్యోగులు పూల వర్షంతో వేదిక వరకు తీసుకెళ్లి వేద పండితుల మంత్రోచ్ఛారణతో మేళ తాళాలతో నిర్వాహకులుఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు వేదిక పైకి ఆహ్వానం పలికారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి డి ఎఫ్ ఎమ్మెల్సీ గోపి మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని సభకి హామీ ఇచ్చారు..రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా ఏపీ ఎన్జీజీవో సంఘం ఉద్యోగుల కోసం శ్రమిస్తూ అనేక ఆర్థిక ప్రయోజనాల అందించిందని తెలిపారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కు హెచ్.ఆర్. పాలసీని అమలు చేయాలని కోరారు..అనంతరం పశ్చిమగోదావరి జిల్లా అడ్ హక్ కమిటీ ప్రకటించారు .చైర్మన్ గా ఉదిసి వెంకట పాండురంగారావు, పోతన సుకుమార్
ఫైనాన్స్ మెంబర్ గా అల్లూరి శ్రీనివాస రాజు, మెంబర్స్ గా ఎం ఆర్ కె రాజు, దేవాబత్తుల నాగదేవిఇంజేటి రమేష్, సుంకర వెంకటేష్ లను ప్రకటించారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెనుమరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు శివప్రసాద్, రాంప్రసాద్, జె ఏ సి నాయకులు ఆర్ ఎస్ హరనాథ్, రాష్ట్ర ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రమణా రెడ్డి, రాష్ట్ర విమెన్ వింగ్ ఉపాధ్యక్షురాలు తోట కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు గంగ చివరి ఆయకట్టుకు ఏప్రిల్ చివరి వరకు సాగునీరు ఇవ్వండి...
### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

**రుద్రవరం.పల్లె వెలుగు :**



నంద్యాల కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశంలో పాల్గొన్న జిల్లా మంత్రులు, ఇరిగేషన్ అధికారులు, కలెక్టర్ కలసి తెలుగు గంగా ఆయకట్టు కింద వరి పంట వేయవద్దు, చివరి భూముల వరకు వరి పంటకు సాగునీరు ఇవ్వలేము కేవలం ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోమని చెప్పడం చాలా అన్యాయం అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు రుద్రవరం మండలంలో జరిగిన సమావేశంలో అన్నారు. జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులలో నీరు సమృద్ధిగా ఉన్నప్పుడు కూడా కేవలం ఆరుతడి పంటలకు మాత్రమే, మార్చి 31 వరకు సాగునీరు అందిస్తాం అనడం జిల్లా రైతాంగాన్ని మోసం చేయడమేనని అన్నారు. ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వల్ల మొక్కజొన్న, వరి,మినుము, ఉల్లి, మిరప పంటల దిగుబడి సగభాగం తగ్గిపోయిందని, ఉన్న వాటిని అమ్ముకుందామంటే మద్దతు ధరలు కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వాలు ఏర్పాటు చేయక తీవ్రంగా నష్టపోయిన రైతాంగం కనీసం ఖరీఫ్ సీజన్లోనైనా వరి పంట సాగు చేసుకోని అప్పులు తీర్చుకోవచ్చు అని ఆశ పడి వరి నారుమల్లు పోస్తున్నారు. వరి పండించే రైతుల్ని మోసం చేసే విధంగా ఉన్న సలహా మండలి తీర్మానాన్ని తెలుగు గంగ ఆయకట్టు రైతులందరూ వ్యతిరేకించాలని ఏప్రిల్ చివరి వరకు, వరి పంట పూర్తయ్యే వరకు సాగునీరు ఇవ్వాలని, ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆయకట్టు భూములకు నీరందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతాంగం ఆందోళన చేస్తారని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలియజేశారు. సకాలంలో విత్తనాలు ఇవ్వలేరు. సరిపడా ఎరువులు ఇవ్వరు. నష్టపరిహారం ఇవ్వరు. పంటల బీమా వర్తింప చేయరు. పండించుకున్న పంటకు మద్దతు ధర అమలు చేయరు. చివరకు పకృతి కనికరించి సాగు నీటి ప్రాజెక్టులు నిండా ఉన్న కూడా పంటలు పూర్తయ్యే వరకు సాగునీరు ఇస్తామని చెప్పలేరు. జిల్లా రైతాంగం ఎలా బతకాలి. ప్రచారంలో రైతు ప్రభుత్వం. ఆచరణలో రైతుల నడ్డి విరిచే ప్రభుత్వం. రైతుల పట్ల కనికరం లేని పాలకులారా సాగు నీటి విడుదల విషయంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం రైతాంగానికి , వరి పండించే రైతాంగానికి అన్యాయం చేయవద్దు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసయ్య, శ్రీనివాసులు, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే అక్రమ మద్యం షాపులను అరికట్టాలి...సీపీఐ..



**కోసిగి, డిసెంబర్ - (పల్లెవెలుగు):** బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక కోసిగి ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య గారిని కలిసి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ మండల కార్యదర్శి గోపాల్ టౌన్ కార్యదర్శి చాంద్ బాషా రైతు సంఘం నాయకులు తాయన్న,ముకప్ప ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి,పరశురాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చిన తర్వాత రాజకీయ నాయకుల అండదండలతో గ్రామ గ్రామాన వీధి వీధినా చోటామోటా రాజకీయ నాయకులు బెల్ట్ షాపులు నిర్వహించి ప్రజలను,మద్యానికి బానిసలుగా తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే గ్రామ గ్రామాన పోలీస్ యంత్రాంగం మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై వేలకు వేలు జరిమానాలు విధిస్తూ కేసులు బనాయిస్తున్నారు కానీ మధ్యాహ్నం అమ్ముతున్న చోటమోట రాజకీయ నాయకులపై ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడంతో వారి ఆక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అంతేకాకుండా గల్లి గల్లికి మద్యం అమ్మకాలు ఉండడంతో ప్రశాంతవంతమైన గ్రామాల్లో కూడా గొడవలకు అల్లర్లకు పాల్పడుతూ యువత చెడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ, ప్రజాసంఘుల, నాయకులు,వీరేష్,వెంకటేష్,ఈరన్న,పంపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సరైన భోజనం అందించాలి





## వంట ఏజెన్సీ తొలగిస్తా,,,,, హెడ్మాస్టర్ పైన చర్యలు తీసుకుంటా,,,,,, ఎంపీడీవో వై పుల్లయ్య,,,,,

**నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 3**

నందవరం మండలంలో ముగతి గ్రామంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వై పుల్లయ్య సందర్శించి సచివాలయంలో ఉద్యోగస్తుల హాజరు పట్టిని పరిశీలించి సకాలంలో హాజరు పట్టిలో సంతకం చేయని వారిని సమయానికి రానందువల్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి పద్ధతి మార్చుకోకపోతే మీపై కఠిన చర్యలు తీసుకొని పడునని సమయపాలన పాటించవలెనని తెలియజేశారు. తదనంతరం సచివాలయం ఎదురుగా ఉన్న ఆర్ డి యు యూనిట్ని పరిశీలించి త్వరలో సదర్ యూనిట్ ద్వారా ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించబడునని తెలియజేశారు తదనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశంలో ఏర్పాటు చేసి ప్రైమరీ స్థాయిలోనే విద్యార్థులకు సిలబస్ పట్ల అవగాహన కల్పించి పాఠ్యాంశాలు చక్కగా బోధించి పై తరగతులకు వెళ్ళినప్పుడు పై తరగతులలో కూడా బాగా రాణించే విధంగా కింది తరగతులలో మంచి పర్ఫీదు సబ్జెక్టులు పట్ల అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి మధ్యాహ్న భోజన సిబ్బందికి సూచనలు ఇచ్చి మెనూ ప్రకారం భోజనం సిద్ధపరచవలనని క్వాలిటీలో ఏమాత్రం తేడా వచ్చిన మీపై చర్యలు తీసుకోబడునని మీయొక్క ఏజెన్సీని రద్దు పరచడం జరుగుతుందని



తెలియజేశారు. తదనంతరం గ్రామానికి మంజూరైన మినీ గోకులం 6 యూనిట్లను స్థానిక నాయకులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాజీ జడ్పిటిసి నెంబరు ఈరన్న గౌడ్ సర్పంచ్ విరూపాక్షి మాజీ సర్పంచ్ , ప్రాథమిక స్కూలు ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప ,వారి సిబ్బంది, ఉపాధి హామీ పథకం ఏపీవో శ్రీనివాసులు, ఈసీ , టి ఏ , పంచాయతీ సెక్రెటరీ రవి , ఫీల్డ్ అసిస్టెంట్ కడుబురప్ప పాల్గొన్నారు.

## పంట పొలాల్లో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 3**

ఎమ్మిగనూరు మండలం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి, పరిశోధనలు, పంటల సాగు, వ్యవసాయ పద్ధతులు, సాంకేతికత లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఏడి ఖాదర్ భాష, ఏవో శివశంకర్, తదితరులు పాల్గొన్నారు









## వికలాంగుల పట్ల ప్రేమను కనబరచాలి.

**డిసెంబర్ 3 పల్లె వెలుగు దినపత్రిక:** వికలాంగ పిల్లల పట్ల జాలి, దయ, ప్రేమ కనబరచాలని ఎంఈఓ చంద్రుడు నాయక్ అన్నారు. బుధవారం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసికంగా, శారీరకంగా ఎదుగుదలలేని పిల్లలకు మనం చూపించే ప్రేమే వారికి ఔషధంగా పనిచేస్తుందన్నారు. ఈ పిల్ల లను జరిగే అన్ని కార్యక్రమాలలో పాల్గొనే లా చూడాలని కోరారు. కొత్త పాఠశాల లలో మీకు అవసరాలు గల కోసం అనేక సౌకర్యాలు కల్పించడంతోపాటు వారి స్థాయికి దగ్గ బోధన అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆటల పోటీలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాధికారి చంద్రుడు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ సునీత, హెచ్ఎం దాసు , సరిత, స్పెషల్ టీచర్స్ గీత, అనిత, బాలయ్య గౌడ్, ఆపరేటర్ తిరుపతయ్య, అంజయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో ప్రజా ఆరోగ్య వేడుకలు..

**కోసిగి, డిసెంబర్ - 03 (పల్లెవెలుగు):** ప్రజలు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, మంచి ఆరోగ్యం ఉంటుందని, కోసిగిలోని ఒకటవ సెక్టర్, నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి కార్యకర్త మద్దమ్మ ఆధ్వర్యంలో "ప్రజా ఆరోగ్య వేడుక" కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఒక్క గర్భవతులు అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారంతో ఎంతో ఆరోగ్య లాభాలు ఉన్నాయని, అలాగే కాన్పు సహాయం కింద పిఎంఎంవివై పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్ యశోదమ్మ, అంగన్వాడి సహాయకురాలు మల్లేశ్వరి, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## హొళగుంద పోలీసుస్టేషన్‌ను వార్షిక తనిఖీ

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 03**

హొళగుంద పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.

పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. కేసులు నమోదుచేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు.

ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య , ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి, డి సి ఆర్ బి సి ఐ గుణశేఖర్ బాబు, హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ ఉన్నారు.

## చౌదర్ పల్లి సర్పంచ్ ఏకగ్రీవం..

**వెల్దండ డిసెంబర్ 3 పల్లె వెలుగు దినపత్రిక:**



వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఎన్నికైనది. గ్రామానికి చెందిన సుంకిరెడ్డి కృష్ణారెడ్డి సర్పంచిగా ఎన్నికయ్యారు. సర్పంచ్ సర్పంచ్ పదవికి మొత్తం ఏడుగురు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. బుధ వారం నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా మిగిలిన ఆరుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను వెనక్కి తీసుకున్నారు. దీంతో సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా సర్పంచ్ పదవికి ఎన్నుకుందున గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం గ్రామ అభివృద్ధికై కృషి చేస్తానని, గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి కృష్ణారెడ్డి తో పాటు లోడిగె కొండల యాదవ్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వైఎస్ వివేకా హత్య కేసులో లోతైన విచారణ జరగాలి

**సీబీఐ కోర్టులో వైఎస్ సునీత న్యాయవాది**

**లేదంటే అసలు నిందితులు తప్పించుకునే ప్రమాదం ఉందన్న న్యాయవాది**

**సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ వేసేలా సీబీఐని ఆదేశించాలని విజ్ఞప్తి**

**తీర్పును ఈ నెల 10కి వాయిదా వేసిన న్యాయమూర్తి**

దివంగత వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో లోతైన విచారణ జరగాలని, లేదంటే అసలు నిందితులు తప్పించుకునే ప్రమాదం ఉందని వైఎస్ సునీత తరఫు న్యాయవాది అన్నారు. తన తండ్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ కుమార్తె వైఎస్ సునీత నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణ జరిగింది.అసలు నిందితులు తప్పించుకోకుండా ఈ కేసు విచారణ జరపాలని ఆమె కోరారు. సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ వేసేలా సీబీఐని ఆదేశించాలని కోరారు. దర్యాప్తు కొనసాగితే సంచలన విషయాలు వెలుగులోకి వస్తాయని కూడా సునీత అభిప్రాయపడ్డారు. దర్యాప్తు కొనసాగించే అవకాశం లేదని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ నెల 10న తీర్పును వెలువరించనుంది.

# ఏపీ సీఎం చంద్రబాబుతో గౌతమ్ అదానీ భేటీ

**అమరావతిలో జరిగిన ఈ భేటీలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై చర్చించిన నేతలు**

**ఏపీలో కొత్త పెట్టుబడుల ప్రణాళికపై కీలక సమీక్ష**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ అమరావతిలో సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో అదానీ గ్రూప్ చేపడుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.

ఈ భేటీకి సంబంధించిన వివరాలను మంత్రి నారా లోకేశ్ తన ట్విట్టర్ ఖాతా ద్వారా పంచుకున్నారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో కలిసి అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఎండీ కరణ్ అదానీలతో అమరావతిలో సమావేశమయ్యాను. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న అదానీ గ్రూప్ ప్రాజెక్టులతో పాటు, రాష్ట్ర భవిష్యత్ వృద్ధి కోసం వారు ప్రణాళిక చేస్తున్న కొత్త పెట్టుబడుల గురించి చర్చించాము," అని లోకేశ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పదేపదే చెబుతున్న విషయం తెలిసిందే.

# పలు కార్యక్రమాలు ప్రారంభం

## పండుగ వాతావరణంలో రైతన్న – మీ కోసం : సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ.





**ఎంఎల్ఏ భూమ అఖిలప్రియ గారి సూచనల మేరకు సాగు నీరు విడుదల చేయాలి. : సొసైటి చైర్మన్ కాటం రెడ్డి అరుణమ్మ.**

శిరివెళ్ల :-(పల్లె వెలుగు)

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమం చేపట్టిందని రైతన్నల సాగును లాభదాయకంగా మార్చేందుకు బుధవారం జరిగిన రైతన్న మీ కోసం అనే వినూత్న కార్యక్రమం పండుగ వాతావరణం లో జరిగిందని బోయలకుంట్ల గ్రామ పీఏసీఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని బోయలకంట్ల గ్రామంలో సొసైటీ సీఈఓ కానాల దస్తగిరి అధ్యక్షతన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, మరియు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ యూనివర్సిటీ ప్రొఫెసర్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు అధికారులు ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సాగును లాభసాటిగా మార్చేందుకు అధిక దిగుబడులు సాధించేందుకు తక్కువ పెట్టుబడితో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతూ పండుగ వాతావరణం సృష్టించాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం నవంబర్ నెల 24 నుంచి 'రైతన్నా మీ కోసం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఆరుగాలం కష్టపడే అన్నదాతలు సాగు చేసిన ప్రతి ఎకరా ఈ క్రాప్ బుకింగ్ చేసినట్లు వ్యవసాయ అధికారి సుధాకర్ తెలియజేశారు. వ్యవసాయాన్ని పండుగ వాతావరణంలో మార్చేందుకు అధిక పెట్టుబడుల నుండి రైతులకు ఉపశమనం కలిగించేలా వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది అన్నదాతలకు అందుబాటులో ఉంటూ తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ సూచించారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఒకవైపు కేసీ కెనాల్, మరో వైపు తెలుగుగంగ నీటి వనరులు ఉన్నాయని ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి సూచనల మేరకు రైతుల సంక్షేమం కోసం సాగునీరు విడుదల చేసి రెండు కార్లు పండించుకునే విధంగా నీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ తెలియజేశారు.

అధికారులు ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి ఆధునిక సాగు పద్ధతులు, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడానికి రాష్ట్రం యొక్క కొత్త ఐదు అంశాల వ్యూహంపై రైతులకు అవగాహన కల్పించామన్నారు.

ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి రైతుల సంక్షేమం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయలకుంట్ల సొసైటీ సిబ్బంది వ్యవసాయ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల కుటుంబాలకు 'సాంత్వన' భరోసా..

**రూ.3 లక్షల ఎక్స్‌గ్రేషియా**

**ఈ పథకం కోసం రూ.5 కోట్లతో నిధి ఏర్పాటు చేశామన్న మంత్రి**

**అనారోగ్యంతో మరణిస్తే రూ. 3 లక్షల ఎక్స్‌గ్రేషియా**

**దేశంలో ఇలాంటి పథకం మరెక్కడా లేదన్న మంత్రి డోలా స్వామి**

**మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ**

డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతూ అనారోగ్యంతో దురదృష్టవశాత్తు మరణించిన విద్యార్థుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'సాంత్వన' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మృతుల కుటుంబానికి రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ పేద విద్యార్థుల కోసం ఇలాంటి పథకం లేదని ఆయన స్పష్టం చేశారు.

తాడేపల్లిలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యాలయంలో నిన్న జరిగిన కార్యక్రమంలో, ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముగ్గురు విద్యార్థినుల కుటుంబాలకు మంత్రి డోలా స్వామి సాంత్వన చెక్కులను అందజేశారు. పల్నాడు జిల్లా ఆర్కేపురం గురుకులం విద్యార్థిని టి.నిహారిక, ప్రకాశం జిల్లా రాచర్ల గురుకులం విద్యార్థిని కొఠారి కర్ణ, బాపట్ల గురుకులం విద్యార్థిని బి. శ్వేత కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 3 లక్షల చొప్పున మొత్తం రూ. 9 లక్షల ఆర్థిక సాయం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో రూ.5కోట్ల నిధులు కేటాయించి ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. "పేద విద్యార్థుల ఆరోగ్యం, వారి కుటుంబాల సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. అనారోగ్యానికి గురైన వారిని గుర్తించి వెంటనే వైద్యం అందించి ఇప్పటివరకు 30 మందికి పైగా విద్యార్థుల ప్రాణాలు కాపాడాం" అని వివరించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. లావణ్య వేణి, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్, డా. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com